# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...

epaper.hyderabadpulsenews.in



విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్ జాతీయ తెలుగు దినపత్రిక

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాడ్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020
- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad



సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 172 | పేజీలు : 08 | మంగళవారం | 30-06-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.


## మూడు నెలల్లోల ఎన్నికలు రావొచ్చు

డీఎంకే శ్రేణులకు స్టాలిన్ పిలుపు

- తమిళనాడులో రాజకీయాలు వేగంగా మారుతున్నాయన్న డీఎంకే అధినేత
- ఇప్పటి నుంచే ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పిలుపు
- టీవీకే మిత్రపక్షాల సపోర్ట్‌తో అధికారంలోకి వచ్చిందన్న స్టాలిన్
- అందుకే ప్రభుత్వం ఎప్పుడు కూలిపోతుందోనని అనుమానం
- టీవీకే హయాంలో అభివృద్ధి మందగించిందన్న మాజీ సీఎం



2

హైదరాబాద్ పల్స్,డెస్క్

తమిళనాడులో రాజకీయ పరిణామాలు వేగంగా మారే అవకాశం ఉందని డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ అన్నారు. మరో ఐదేళ్లు ఎదురుచూడాల్సిన అవసరం లేదని, మూడు నెలలు లేదా ఆరు నెలల్లో ఎన్నికలు రావొచ్చని పార్టీ శ్రేణులను అప్రమత్తం చేశారు. ఇప్పటి నుంచే ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.చెన్నైలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మాజీ మంత్రి బెంజమిన్‌తో పాటు పలువురు ఏఐఏడీఎంకే నేతలు, కార్యకర్తలు

## నేటి నుంచి
# రైతు భరోసా

- తొలివిడతలో 41.37 లక్షల మంది అన్నదాతలకు లబ్ది
- నేటి నుంచి రైతుభరోసా నిధుల విడుదల చేస్తామన్న మంత్రి తుమ్మల
- నేడు 2 ఎకరాల వరకు రైతుభరోసా నిధుల జమ
- మిగతావారికి దశలవారీగా విడుదల చేస్తామన్న మంత్రి

2



హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

రైతుభరోసా నిధుల విడుదలపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక ప్రకటన చేశారు. నేటి నుంచి రైతుల ఖాతాల్లో నిధుల జమ చేస్తామని తెలిపారు. అర్హులైన అన్నదాతలకు పెట్టుబడి సాయంగా దశలవారీగా నిధులు విడుదల చేస్తామని చెప్పారు. మొత్తంగా 10 రోజుల్లో అందరికీ నిధులు జమచేస్తామన్నారు.రైతుభరోసా నిధుల విడుదల కోసం ఖమ్మం జిల్లా మధిరలో 'రైతు ఆశీర్వద సభ'ను నిర్వహించాలని ప్రభుత్వం తొలుత భావించింది. తొలి విడత నిధులు జమచేయాలని ప్లాన్? చేసింది. అయితే ఖమ్మంలో కురిసిన భారీ



## ప్రతిపక్ష నేతగా
# మరోసారి

- రాజ్యసభ ప్రతిపక్ష నేతగా మరోసారి మల్లికార్జున ఖర్గే
- ఖర్గేను ప్రతిపక్ష నేతగా గుర్తించిన రాజ్యసభ చైర్మన్
- ఇటీవల జరిగిన ఎన్నికల్లో రాజ్యసభకు ఎన్నికైన ఖర్గే
- రాజ్యసభ సభ్యునిగా ప్రమాణం చేసిన మల్లికార్జున ఖర్గే
- ఈనెల 26నుంచి అమల్లోకి రానున్న ఖర్గే నియామకం

2

హైదరాబాద్ పల్స్,డెస్క్

రాజ్యసభకు తిరిగి ఎన్నికైన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రతిపక్ష నేతగా మళ్లీ గుర్తింపు పొందారు. ఆయన పదవీకాలం ఈనెల 25తో ముగియనుండగా ఇటీవల జరిగిన రాజ్యసభ

## వాటితోనే రేవంత్
# గెలిచారా?

- కొడంగల్‌లో 33 వేల డూప్లికేట్ ఓట్లు ఉన్నాయి... వాటితోనే రేవంత్ గెలిచారా?: కవిత
- దేశ వ్యాప్తంగా ఎనిమిది సార్లు 'సర్' ప్రక్రియ జరిగిందన్న కవిత
- బోధన్ లో ఇప్పటి వరకు 7 వేల ఓట్లు తీసేశారని వెల్లడి
- హైదరాబాద్‌లో ఉండే చాలా మందికి ఏపీలో కూడా ఓట్లు ఉన్నాయన్న కవిత

2



## ఎవరికీ
# అన్యాయం జరగదు



2

- మూసీ ప్రాజెక్టులో ఎవరికీ అన్యాయం జరగదు: మంత్రి పొంగులేటి
- మూసీ ప్రాజెక్టు భూసేకరణ, పునరావాసం అంశాలపై పొంగులేటి సమీక్ష
- ఇళ్లు కోల్పోయే వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలని ఆదేశం
- భూములు కోల్పోయే రైతులకు పరిహారం, పునరావాసం కల్పిస్తామని వెల్లడి

## భాగమైనందుకు
# గర్వించండి

- ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులో భాగమైనందుకు గర్వించండి: సీఎం చంద్రబాబు
- అమరావతి నిర్మాణంలో భాగమైనందుకు గర్వపడాలన్న సీఎం
- నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టు సంస్థలకు ఆదేశం
- రూ.50,999 కోట్ల విలువైన పనులు పురోగతిలో ఉన్నాయని వెల్లడి
- ప్రతి రెండు నెలలకు ఒకసారి పనుల పురోగతిపై సమీక్ష జరుపుతామన్న చంద్రబాబు
- అసెంబ్లీ, హైకోర్టు నిర్మాణాలు ఐకానిక్‌గా ఉండాలని సూచన



2

హైదరాబాద్ పల్స్,డెస్క్

దేశం గర్వించే రాజధాని అమరావతి నిర్మాణంలో భాగమైనందుకు ప్రతి ఒక్కరూ గర్వపడాలని, ఇది కేవలం కట్టడాల నిర్మాణం కాదని, ఓ చరిత్ర నిర్మాణమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులో పాలుపంచుకుంటున్న కాంట్రాక్టు సంస్థలు, తాము ఒక బ్రాండ్‌ను సంపాదిస్తున్నామన్న భావనతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాజధాని నిర్మాణ పనుల పురోగతిపై సచివాలయంలో ఎల్ అండ్ టీ,

## బండ్ల రిజిస్ట్రేషన్
# బంద్

- ఢిల్లీ సర్కారు కీలక నిర్ణయం..
- ఆ తేదీ తర్వాత పెట్రోల్ బండ్ల రిజిస్ట్రేషన్ బంద్
- 'ఢిల్లీ ఈవీ పాలసీ 2026'కు ఢిల్లీ కేబినెట్ ఆమోదం
- వినియోగదారులకు రూ.15,000 కోట్ల మేర ప్రయోజనాలు కల్పన
- ఎలక్ట్రిక్ వాహనాలకు 100 శాతం రోడ్ ట్యాక్స్, రిజిస్ట్రేషన్ ఫీజు రద్దు
- కాలుష్య రహిత రాజధానిగా మార్చడమే ప్రధాన లక్ష్యం
- జూలై 1 నుంచి కొత్త పాలసీ అమల్లోకి వచ్చే అవకాశం

2




హైదరాబాద్ పల్స్,డెస్క్

దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యాన్ని తగ్గించి, ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించే దిశగా బీజేపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. "ఢిల్లీ ఈవీ పాలసీ 2026"కు తమ కేబినెట్ ఆమోదం తెలిపిందని ముఖ్యమంత్రి రేఖా గుప్తా సోమవారం ప్రకటించారు. ఈ కొత్త

తెలంగాణలో ఐపీఎస్ అధికారుల బదిలీలు

2

## ఆస్తులు జప్తు చేశాం

గంజాయి స్మగ్లర్లపై ఉక్కుపాదం మోపాం:అనిత

- గంజాయి సాగును రికార్డు స్థాయిలో సున్నాకు చేర్చామన్న అనిత
- దీని కారణంగా క్రైమ్ రేటు 14 శాతం తగ్గిందని వెల్లడి
- ఈగల్ వింగ్ అద్భుతమైన ఫలితాలను సాధిస్తోందని కితాబు

2



## తక్షణమే గృహాలను
# మంజూరు చేయాలి



2

- వీబీ జీ రామ్ జీ పథకంపై కేంద్రానికి అభ్యంతరాలను తెలియజేసిన సీతక్క
- జాతీయ గ్రామీణాభివృద్ధి సదస్సులో పాల్గొన్న సీతక్క
- కొత్త పథకం ప్రవేశపెడితే మొత్తం ఆర్థిక భారరాష్ట్రంపైనే పడుతుందని వ్యాఖ్య
- పీఎం ఆవాస్ యోజన కింద తక్షణమే గృహాలను మంజూరు చేయాలని విన్నపం

# మూడు నెలల్లోల ఎన్నికలు రావొచ్చు

మొదటి పేజీ తరువాయి

డీఎంకేలో చేరారు. ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న టీవీకే ప్రభుత్వానికి సొంతంగా మెజారిటీ లేదన్నారు. 118 సీట్ల మెజారిటీ అవసరం కాగా ఆ పార్టీకి 108 స్థానాలే వచ్చాయని గుర్తు చేశారు.ప్రస్తుతం ప్రభుత్వం ఇతర పార్టీల మద్దతుతోనే కొనసాగుతోందన్నారు. ఇటీవల వరకు డీఎంకే కూటమిలో ఉన్న కాంగ్రెస్, వామపక్షాలు, వీసీకే, ఐయూఎంఎల్ మద్దతుతోనే ప్రభుత్వం నడుస్తోందని చెప్పారు. అలాంటి ప్రభుత్వం ఎంతకాలం కొనసాగుతుందో చెప్పలేమన్నారు. ఎప్పుడు కూలిపోతుందో తెలియదని వ్యాఖ్యానించారు.అందుకే పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుంచే ఎన్నికలకు సిద్ధం కావాలని స్టాలిన్ సూచించారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తర్వాత కాకుండా, ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో పని ప్రారంభించాలని కోరారు. డీఎంకేను మళ్లీ అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.టీవీకే ప్రభుత్వంపై కూడా స్టాలిన్ విమర్శలు గుప్పించారు. గత నెల రోజులుగా రాష్ట్రంలో అభివృద్ధి మందగించిందన్నారు. పెట్టుబడిదారులు ఇతర రాష్ట్రాలకు వెళుతున్నారని ఆరోపించారు. మహిళలపై నేరాలు, మాదకద్రవ్యాల కేసులు, దోపిడీలు, పెట్రోల్ బాంబు దాడులు, విద్యుత్ కోతలు పెరిగాయని విమర్శించారు.ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ కూడా ప్రభుత్వంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఒకప్పుడు తమిళనాడులో ఉన్న సుపరిపాలన ఇప్పుడు కనిపించడం లేదన్నారు. ప్రజలు విద్యుత్, తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం పాలన కంటే ప్రచారంపైనే ఎక్కువ దృష్టి పెడుతోందని విమర్శించారు. అసెంబ్లీ సమావేశాలు సభలా కాకుండా సినిమా షూటింగ్‌లా మారిపోయాయని ఎద్దేవా చేశారు.

# వాటితోనే రేవంత్ గెలిచారా?

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ హాట్ టాపిక్ గా మారింది. దీనిపై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మీడియాతో మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా ఇప్పటివరకు ఎనిమిది సార్లు 'సర్' ప్రక్రియ జరిగిందని తెలిపారు. బోధన్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 7 వేల ఓట్లు తీసేశారని... దీనిపై ఎన్నికల సంఘం తక్షణమే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గం కొడంగల్‌లో కేవలం 800 ఓట్లను మాత్రమే తొలగించారని కవిత విమర్శించారు. కానీ తాము క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే.. అక్కడ ఏకంగా 33 వేల డూప్లికేట్ ఓట్లు ఉన్నట్లు తేలిందని అన్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి 32 వేల మెజారిటీతోనే గెలిచారని.. ఈ డూప్లికేట్ ఓట్లతోనే ఆయన గెలిచారా? అనే అనుమానం తమకు ఉందన్నారు. సినీనటుడు ప్రకాశ్ రాజ్‌కు రెండు వేర్వేరు చోట్ల ఓట్లు ఉన్నాయని, వాటిని తొలగించడానికి ఏడేళ్ల సుదీర్ఘ సమయం పట్టిందని ఈసీని విమర్శించారు. హైదరాబాద్‌లో ఉండే చాలా మంది ఓటర్లకు అటు ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఓట్లు ఉన్నాయని, ఈ డూప్లికేట్ ఓట్లను తొలగించడంలో అధికారులు ఫెయిల్ అయ్యారని ఆరోపించారు. దేశవ్యాప్తంగా 'సర్' ప్రక్రియ జరుగుతున్నందున.. రాష్ట్రాల మధ్య ఉన్న ఓటర్ డేటాను లోతుగా పరిశీలన చేయాలని కవిత సూచించారు. ఒక పౌరుడికి దేశంలో ఎక్కడైనా ఒకే ఒక్క చోట మాత్రమే ఓటు ఉండేలా చూడాలని అన్నారు. డూప్లికేట్ ఓట్ల స్కామ్‌పై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

# తక్షణమే గృహాలను మంజూరు చేయాలి

మొదటి పేజీ తరువాయి



వీబీ జీ రామ్ జీ పథకం 60:40 నిధుల విధానంపై తెలంగాణకు తీవ్ర అభ్యంతరాలు ఉన్నాయని మంత్రి సీతక్క కేంద్రానికి తెలియజేశారు.ఢిల్లీలో జరిగిన జాతీయ గ్రామీణాభివృద్ధి సదస్సులో పాల్గొన్న ఆమె... తెలంగాణలో అమలు చేస్తున్న గ్రామీణాభివృద్ధి పథకాల వివరాలను కేంద్రానికి వివరించారు.జులై 2న వీబీ జీ రామ్ జీ పథకం కొనసాగించాలా? లేక కొత్త పథకం తీసుకురావాలా? అనే అంశంపై తెలంగాణ కేబినెట్ తుది నిర్ణయం తీసుకుంటుందని సీతక్క ప్రకటించారు. కొత్త పథకం ప్రవేశపెడితే 100 శాతం ఆర్థిక భారం రాష్ట్రంపైనే పడుతుందని, ఇది సమస్యాత్మకమని కేంద్రానికి తెలియజేశారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్‌లో 100 శాతం వేతనాల విధానం కొనసాగించాలని, మెటీరియల్ కాంపోనెంట్‌కు 75 శాతం కేంద్ర వాటా ఉండాలని విజ్ఞప్తి చేశారు.పీఎం ఆవాస్ యోజన కింద గత బీఆర్ఎస్ ప్రభుత్వం వద్దనడంతో కేటాయింపులు లేవని... ఆ పథకం కింద తక్షణమే గృహాలు మంజూరు చేయాలని సీతక్క కోరారు. పీఎంజీఎస్‌వై రోడ్లకు అటవీ అనుమతులు ప్రధాన అడ్డంకిగా ఉన్నాయని, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు వినతిపత్రం అందజేశామని తెలిపారు. తెలంగాణలో జల్ సంచార్ విభాగంలో 13 జాతీయ అవార్డులు సాధించడం కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని సీతక్క పేర్కొన్నారు.

# ఎవరికీ అన్యాయం జరగదు

మొదటి పేజీ తరువాయి

మూసీ నది పునరుద్ధరణ ప్రాజెక్టులో ఎవరికీ అన్యాయం జరగనీయబోమని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. భూసేకరణ, పునరావాసం అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి... మానవీయ కోణాన్ని దృష్టిలో ఉంచుకుని భూసేకరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇళ్లు కోల్పోయే కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలని సూచించారు. భూములు కోల్పోయే రైతులకు తగిన పరిహారం, పునరావాసం అందించాలని, ఈ విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. మూసీ ప్రాజెక్టు ద్వారా హైదరాబాద్ నగరం మరింత అందంగా మారాలని, విస్తృతంగా అభివృద్ధి చెందాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ప్రాజెక్టు వల్ల ఏ ఒక్కరికీ ఇబ్బంది కలగకుండా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# బండ్ల రిజిస్ట్రేషన్ బంద్

మొదటి పేజీ తరువాయి

విధానం జూలై 1 నుంచి అమల్లోకి వచ్చి, 2030 మార్చి 31 వరకు కొనసాగే అవకాశం ఉందని ఆమె తెలిపారు.ఈ పాలసీ ద్వారా రాబోయే నాలుగేళ్లలో పౌరులకు సుమారు రూ. 15,000 కోట్ల ప్రయోజనాలు చేకూరుతాయని సీఎం వివరించారు. ఇందులో భాగంగా, ప్రభుత్వం నేరుగా రూ. 7,000 కోట్లను ఛార్జింగ్ స్టేషన్లు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ఖర్చు చేయనుంది. మరో రూ. 8,000 కోట్లను పన్ను మినహాయింపులు, ప్రోత్సాహకాల రూపంలో ఈవీ వినియోగదారులకు అందిస్తుంది. లెఫ్టినెంట్ గవర్నర్ తరంజిత్ సింగ్ సంధు ఆమోదం తర్వాత ఈ పాలసీ అధికారికంగా అమల్లోకి వస్తుంది.ఈ కొత్త పాలసీలో భాగంగా, 2027 జనవరి 1వ తేదీ నుంచి ఢిల్లీలో కొత్త పెట్రోల్ లేదా సీఎన్‌జీ ఆటో రిక్షాల రిజిస్ట్రేషన్‌ను పూర్తిగా నిషేధిస్తారు. ఆ తర్వాత కేవలం ఎలక్ట్రిక్ ఆటోలకు మాత్రమే అనుమతి ఉంటుంది. అదేవిధంగా, 2028 ఏప్రిల్ 1వ తేదీ నుంచి కొత్త పెట్రోల్, సీఎన్‌జీ టూవీలర్ల రిజిస్ట్రేషన్లను కూడా నిలిపివేయనున్నారు.కొత్త విధానం ప్రకారం, ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేసేవారికి 100 శాతం రోడ్డు పన్ను, రిజిస్ట్రేషన్ ఫీజు నుంచి పూర్తి మినహాయింపు లభిస్తుంది. కార్ల విషయానికొస్తే, రూ. 30 లక్షల లోపు ఎక్స్-షోరూమ్ ధర ఉన్న వాహనాలకు ఈ ప్రయోజనం వర్తిస్తుంది. ద్విచక్ర వాహనాలు, త్రిచక్ర వాహనాలు, కార్లు, తేలికపాటి గూడ్స్ ట్రక్కులు, గ్రామీణ సేవా వాహనాలతో సహా అన్ని రకాల వాహనాలకు ఈ పాలసీ వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది.సాధారణ వాహనాలకు, ఎలక్ట్రిక్ వాహనాలకు మధ్య ధర వ్యత్యాసాన్ని తగ్గించడమే లక్ష్యంగా ఈ రాయితీలు రూపొందించినట్లు సీఎం రేఖా గుప్తా తెలిపారు. "కాలుష్య రహిత, స్వచ్ఛమైన రవాణా రాజధానిగా ఢిల్లీని మార్చడమే ఈ పాలసీ ప్రధాన ఉద్దేశం" అని ఆమె పేర్కొన్నారు. వాహనాల కొనుగోలును ప్రోత్సహించడమే కాకుండా, పాత వాహనాల తుక్కు (స్క్రాపింగ్), ఛార్జింగ్ మౌలిక సదుపాయాల కల్పనపై కూడా ఈ పాలసీ దృష్టి సారిస్తుందని ఆమె వివరించారు. ఈ పాలసీ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన కేబినెట్ మంత్రులు పంకజ్ కుమార్ సింగ్, ఆశిష్ సూద్, మంజిందర్ సింగ్ సిర్సాలను సీఎం అభినందించారు.

# ఆస్తులు జప్తు చేశాం

మొదటి పేజీ తరువాయి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గంజాయి, డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. కూటమి ప్రభుత్వం తీసుకున్న కఠిన నిర్ణయాల వల్ల రాష్ట్రంలో గంజాయి సాగును రికార్డు స్థాయిలో దాదాపు సున్నాకు చేర్చామని, దీని కారణంగా ఏపీలో నేరాల రేటు ఏకంగా 14 శాతం తగ్గిందని ఏపీ హోంమంత్రి అనిత వెల్లడించారు.రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ నెట్‌వర్క్‌ను కూకటి వేళ్లతో పెకలించడానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక వింగ్ 'ఈగల్' టాస్క్‌ఫోర్స్ క్షేత్రస్థాయిలో అద్భుతమైన ఫలితాలను సాధిస్తోందని హోంమంత్రి కొనియాడారు. ఈ స్పెషల్ ఆపరేషన్ల ద్వారా ఇప్పటివరకు దాదాపు 1.20 లక్షల కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని, శాస్త్రీయ పద్ధతుల్లో పూర్తిగా దహనం చేసినట్లు తెలిపారు. కేవలం మత్తు పదార్థాలను సీజ్ చేయడమే కాకుండా... అంతరాష్ట్ర స్మగ్లర్లకు చెందిన సుమారు రూ. 24 కోట్ల విలువైన ఆస్తులను ప్రభుత్వం జప్తు చేసిందని వెల్లడించారు.యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న మత్తు మాఫియాపై ఉక్కుపాదం మోపేలా రాబోయే రోజుల్లో ఏజెన్సీ ఏరియాల్లో తనిఖీలను మరింత తీవ్రతరం చేస్తామని, డ్రగ్స్ సమాచారాన్ని గోప్యంగా అందించడానికి 'ఈగల్' కొత్త వెబ్‌సైట్, టోల్‌ఫ్రీ నంబర్‌ను కూడా అందుబాటులోకి తెచ్చామని అనిత తెలిపారు.

# ప్రతిపక్ష నేతగా మరోసారి

మొదటి పేజీ తరువాయి

ఎన్నికల్లో తిరిగి ఎన్నికయ్యారు. దీంతో రాజ్యసభ ఛైర్మన్ రాధాకృష్ణన్ ఖర్గేను ప్రతిపక్ష నేతగా గుర్తించారు. ఈనెల 26నుంచి ప్రతిపక్ష నేతగా ఆయన నియామకం అమల్లోకి వస్తుందని రాజ్యసభ సెక్రటరీ జనరల్ ప్రాజ మోదీ బులెటిన్ విడుదల చేశారు.అంతకుముందు రాజ్యసభ ఛైర్మన్ ఛాంబర్?లో సోమవారం మల్లికార్జున ఖర్గే ప్రమాణం చేశారు. ఖర్గే చేత రాజ్యసభ ఛైర్మన్ ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఖర్గే తన చేతిలో రాజ్యాంగ ప్రతిని పట్టుకుని హిందీలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా హాజరయ్యారు. రాజ్యసభ సభ్యుడిగా మరోసారి ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం, ప్రతిపక్ష నాయకుడిగా తన సేవలను కొనసాగిస్తానని ఖర్గే అన్నారు. రాజ్యసభకు తన పునఃనియమించడాన్ని, ప్రతిపక్ష నాయకుడిగా తనను కొనసాగించడాన్ని అపారమైన గర్వకారణంగా అభివర్ణించారు. అటు అధికారులు, పార్టీ నాయకత్వం, రాజకీయ సహచరులు అందించిన మద్దతుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు."రాబోయే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో మరింత బలమైన సమన్వయం కోసం ఎదురుచూస్తున్నాను. తద్వారా మనమందరం కలిసి అధికారంలో ఉన్న ప్రభుత్వాన్ని మరింత జవాబుదారీగా చేయగలం. ప్రజల తీవ్రమైన ఆందోళనలు, ఆకాంక్షలు, గొంతులను మేము చిత్తశుద్ధితో, దృఢ విశ్వాసంతో, సంకల్పంతో లేవనెత్తుతూనే ఉంటాం. అదే మా ప్రధాన కర్తవ్యం. ఇది నా బాధ్యత కూడా. దీనిని నేను అత్యంత నిబద్ధతతో నిర్వర్తిస్తాను." అని ఖర్గే ఎక్స్‌లో రాసుకొచ్చారు.ఇదిలా ఉండగా, కాంగ్రెస్ అధినేత మల్లికార్జున ఖర్గే, బీజేపీ నేత తరుణ్ చుగ్ సహా ఎనిమిది మంది నూతన రాజ్యసభ ఎంపీలు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్యసభ చైర్మన్ సీపీ రాధాకృష్ణన్ నూతన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఖర్గే ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ ఛాంబర్‌లో ప్రత్యేకంగా ప్రమాణ స్వీకారం చేయగా, మిగిలిన ఏడుగురు సభ్యులు రాజ్యసభ ఛాంబర్‌లో ప్రమాణం చేశారు.నూతనంగా ప్రమాణం చేసిన వారిలో జితేంద్ర మేఘ్‌జీభాయ్ కంజారియా, మాన్‌సింగ్ మేరామన్ పర్మార్ (గుజరాత్), ఎం. నాగరాజ (కర్ణాటక), రాజేంద్ర హీరాలాల్ జైన్ (మహారాష్ట్ర), అధికారిమయుమ్ శారదా దేవి (మణిపూర్), అల్కా సింగ్ (రాజస్థాన్) ఉన్నారు. చైర్మన్ ఛాంబర్, సభలో జరిగిన ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమాల్లో రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్, సభ నేత జేపీ నడ్డా, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు, న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ పాల్గొన్నారు.

# భాగమైనందుకు గర్వించండి

మొదటి పేజీ తరువాయి

షాపూర్ జీ పల్లోంజి, మెగా ఇంజినీరింగ్, ఎన్సీసీ వంటి ప్రముఖ నిర్మాణ సంస్థల ప్రతినిధులతో సోమవారం ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, "హైదరాబాద్ ప్లస్‌గా అమరావతిని నిర్మిస్తున్నాం. ఇది యావత్ దేశానికి గర్వకారణంగా నిలవాలి. అత్యుత్తమ నివాసయోగ్య నగరంగా రూపుదిద్దుకుంటున్న అమరావతిలో మేం భాగస్వాములం అయ్యామన్న ఆలోచనతో కాంట్రాక్టర్లు పనిచేయాలి" అని సూచించారు.నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి, నిర్దేశిత గడువు కంటే ముందే పూర్తి చేయాలని ఆదేశించారు.నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని, అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయ టవర్లు రాష్ట్రానికి ఐకానిక్ నిర్మాణాలుగా నిలిచిపోవాలని ఆకాంక్షించారు.ప్రస్తుతం రాజధాని పరిధిలో రూ.50,999 కోట్ల విలువైన పనులు వివిధ దశల్లో ఉన్నాయని అధికారులు సీఎంకు వివరించారు. హౌసింగ్, ట్రంక్ ఇన్‌ఫ్రా, ఎల్పీఎస్ ఇన్‌ఫ్రాతో పాటు కీలకమైన ప్రభుత్వ భవనాల నిర్మాణం వేగంగా జరుగుతోందని తెలిపారు. పనుల వేగవంతానికి అవసరమైన యంత్రాలు, మానవ వనరులను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. ప్రస్తుతం 26,924 మంది కార్మికులు, 5,140కి పైగా భారీ యంత్రాలు పనుల్లో నిమగ్నమై ఉన్నాయని పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ ముఖ్యమంత్రికి వివరించారు. భవిష్యత్తులో వరద ముంపు సమస్యలు తలెత్తకుండా కొండవీటి వాగు, పాలవాగులను వెడల్పు చేస్తున్నామని తెలిపారు.గత పాలకులు ఐదేళ్ల పాటు రాజధాని నిర్మాణాన్ని పూర్తిగా నిలిపివేశారని, రెండేళ్లుగా తాము మళ్లీ పనులను గాడిలో పెట్టామని చంద్రబాబు గుర్తుచేశారు. దేశంలోని పవిత్ర క్షేత్రాల నుంచి మట్టి, నీరు తెచ్చి పునీతం చేసిన ఈ ప్రాంతంలో నిర్మాణాలను అడ్డుకోవడానికి కొందరు ప్రయత్నిస్తున్నారని, అయినా రాష్ట్ర ప్రజల ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టం చేశారు. నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించేందుకు ప్రతి రెండు నెలలకు ఒకసారి సమావేశం అవుతానని తెలిపారు. నిర్మాణాలు పూర్తయ్యాక, ప్రారంభోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆహ్వానిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ఈ సమీక్షలో సీఆర్డీఏ అధికారులు, వివిధ కాంట్రాక్టు సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు

# నేటి నుంచి రైతుభరోసా

మొదటి పేజీ తరువాయి

వర్షానికి ఏర్పాటుచేయాలని భావించిన రైతు మేళా, మంగళవారం కార్యక్రమం కోసం ఏర్పాటుచేసిన సభా ప్రాంగణం వద్ద ఇబ్బందులు తలెత్తాయి. దీంతో రైతు మేళా, రైతు ఆశీర్వాద సభను ప్రభుత్వం రద్దు చేసింది.

రైతు భరోసా పంపిణీ సదస్సు

రైతు భరోసా నిధుల విడుదల కోసం రైతు ఆశీర్వాద సభకు బదులుగా హైదరాబాద్ శిల్పకళా వేదికలో 'రైతు భరోసా పంపిణీ సదస్సు'గా నిర్వహించాలని సీఎం రేవంత్?రెడ్డి ఆదేశించారు. మంగళవారం సాయంత్రం 4 గంటలకు ఈ కార్యక్రమం జరగనుంది.

కొత్తవారికి కూడా పెట్టుబడి సాయం

అన్నదాతలకు పెట్టుబడి సాయం కింద తొలి విడతలో 2 ఎకరాల వరకు నిధులు విడుదల చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రేపు 41.37 లక్షల మంది రైతుల కోసం, రూ.2,482 కోట్లు విడుదల చేస్తామన్నారు. మిగతా వారికి దశలవారీగా నిధులు జమచేస్తామని చెప్పారు. మొత్తంగా 10 రోజుల్లో అర్హులందరికీ పెట్టుబడి సాయం అందజేయనున్నారు. కొత్తగా పాసుబుక్‌లు వచ్చిన వారు జులై 5 లోపు రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవచ్చని మంత్రి తుమ్మల చెప్పారు.

మధిరలో కచ్చితంగా సభ నిర్వహిస్తాం

వర్షాల వల్లనే రైతు ఆశీర్వాద సభ వేదికను మార్చినట్లు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈనెల 4 వరకు వర్షాలు ఉన్నాయని వాతావరణశాఖ చెప్పిందన్నారు. ఖమ్మం జిల్లా మధిరలో కచ్చితంగా సభ నిర్వహిస్తామని భట్టి చెప్పారు. రైతుభరోసా ముగింపు వేడుకగా సభ నిర్వహించే ఆలోచన చేస్తున్నామన్నారు. అనుకూల వాతావరణం చూసి మధిర సభ తేదీని మళ్లీ ప్రకటిస్తామని భట్టి వెల్లడించారు.

# తెలంగాణలో ఐపీఎస్ అధికారుల బదిలీలు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర పోలీసు శాఖలో ఐపీఎస్, ఎస్‌పీఎస్ అధికారుల బదిలీలు, పోస్టింగులు చేపట్టింది. ఈ మేరకు జీఓ ఆర్.టి. నెం.931ను జారీ చేసింది. పలువురు అధికారులకు కొత్త బాధ్యతలు అప్పగించగా, మరికొందరికి అదనపు బాధ్యతలు కేటాయించింది.రామగుండం పోలీస్ కమిషనర్‌గా కొనసాగుతున్న అంబర్ కిశోర్ ఝాకు డీఐజీ, జోన్-1 (కాళేశ్వరం) అదనపు బాధ్యతలు అప్పగించారు.హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ డి. జోయెల్ డేవిస్‌కు డీఐజీ, జోన్-5 (యాదాద్రి) బాధ్యతలు కూడా అప్పగించారు.వరంగల్ పోలీస్ కమిషనర్‌గా ఉన్న సన్‌ప్రీత్ సింగ్‌ను సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్‌గా బదిలీ చేస్తూ, డీఐజీ జోన్-3 (రాజన్న) అదనపు బాధ్యతలు ఇచ్చారు.హైదరాబాద్ నార్త్ రేంజ్ (లా అండ్ ఆర్డర్) జాయింట్ కమిషనర్‌గా ఉన్న ఎన్. శ్వేతను వరంగల్ పోలీస్ కమిషనర్‌గా నియమిస్తూ, డీఐజీ జోన్-4 (భద్రాద్రి) బాధ్యతలు కూడా అప్పగించారు.ఇంటెలిజెన్స్ సీఐ సెల్ డీఐజీగా కొనసాగుతున్న ఆర్. భాస్కరన్‌కు జోన్-2 (బాసర) డీఐజీ అదనపు బాధ్యతలు కేటాయించారు. స్పెషల్ బ్రాంచ్ జాయింట్ కమిషనర్ ఎస్.ఎం. విజయ్ కుమార్‌కు హైదరాబాద్ నార్త్ రేంజ్ జాయింట్ కమిషనర్ (లా అండ్ ఆర్డర్) అదనపు బాధ్యతలు అప్పగించారు.ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా ఉన్న చి. సింధు శర్మను ఇంటెలిజెన్స్ సీఐ సెల్ ఎస్పీగా బదిలీ చేసి, ఎస్ఐబీ ఎస్పీ బాధ్యతలు కూడా అప్పగించారు. ఎస్ఐబీ ఎస్పీగా ఉన్న వై. సాయి శేఖర్‌ను సికింద్రాబాద్ రైల్వే పోలీస్ ఎస్పీగా బదిలీ చేశారు.హైదరాబాద్ డీసీపీ (ఎస్ఎం అండ్ ఐటీ)గా ఉన్న చెన్నూరి రూపేష్, ఏసీబీ జాయింట్ డైరెక్టర్ చి. ప్రవీణ్ కుమార్లను సీఐడీ ఎస్పీలుగా నియమించారు. పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న ఆర్. వెంకటేశ్వర్లును హైదరాబాద్ సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీగా నియమించారు.వనపర్తి అదనపు ఎస్పీ (అడ్మిన్)గా ఉన్న రాజేష్ మీనాను వికారాబాద్ అదనపు ఎస్పీ (అడ్మిన్)గా బదిలీ చేశారు. వికారాబాద్ అదనపు ఎస్పీ (అడ్మిన్)గా ఉన్న బి. రాములు నాయక్‌ను ఆ బాధ్యతల నుంచి రిలీవ్ చేసి, డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

# ప్రజల సమస్యల పరిష్కారానికి వేదికగా ప్రజావాణి కార్యక్రమం

**ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్న జిల్లా ఎస్పీ.**

**ప్రతి ఫిర్యాదుపై నిష్పక్షపాత విచారణ జరిపి సత్వర న్యాయం అందించాలని అధికారులకు ఆదేశాలు.**

**జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి**

**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 29, సంగారెడ్డి ప్రతినిధి:**
జిల్లా ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఈ రోజు ఎస్పీ



పరితోష్ పంకజ్, ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను ఓపికగా విని, సంబంధిత అంశాలపై స్థానిక ఎస్.హెచ్.ఓ లతో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, మీ సమస్యలకు స్థానిక పోలీస్ స్టేషన్‌లలో పరిష్కారం దొరకనప్పుడు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి సేవలు వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదులపై జిల్లా పోలీసు కార్యాలయం నుండి ప్రత్యేక పర్యాయవేక్షణ కొనసాగుతుందని, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ తెలిపారు. ప్రజలకు త్వరితగతిన, పారదర్శకంగా న్యాయం అందించడమే సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖ లక్ష్యమని ఎస్పీ పేర్కొన్నారు.

# ఖేడ్ మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో పలు కీలక తీర్మానాలకు ఆమోదం

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 29, నారాయణ ఖేడ్ :**
నారాయణఖేడ్ నియోజకవర్గం నారాయణఖేడ్ మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నాడు మున్సిపల్ చైర్మన్ నగేష్ శెట్కార్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మున్సిపల్ కమిషనర్ వి. ప్రశాంతి, మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో మున్సిపల్ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించి, వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ప్రధానంగా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద



లబ్ధిదారులకు నిధుల మంజూరు, మున్సిపల్ పరిధిలో వివిధ అభివృద్ధి పనులకు పరిపాలనా అనుమతులు, 2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ప్రతిపాదనలు, పారిశుధ్య నిర్వహణ, మౌలిక వసతుల అభివృద్ధి, రోడ్లు, డ్రైనేజీలు, స్ట్రీట్ లైట్లు, ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు తదితర అంశాలకు ఆమోదం తెలిపారు. అదేవిధంగా పట్టణ ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించే దిశగా పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై సభ్యులు తమ అభిప్రాయాలు వెల్లడించగా, ప్రజలకు ఉపయోగపడే నిర్ణయాలను సమావేశం ఆమోదించింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ నగేష్ శెట్కార్ అండ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ, నారాయణఖేడ్ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి కొనసాగుతుందని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ నగేష్ శెట్కార్ మాట్లాడుతూ, ప్రజా అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేస్తామని అన్నారు.

# మృత్యు తాండవం: 1,450 మంది బలి! చావుబతుకుల్లో దేశం

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 29 :**
ఒక్క సెకను.. అంతా ఒక్క సెకనులో మారిపోయింది. అకస్మాత్తుగా భూమి కంపించే శబ్దం, గోడలు కూలేచప్పుడు భయంకరంగా మృత్యువును నిద్రలేపాయి. గత బుధవారం రాత్రి వెనెజువెలాను తాకిన 7.2, 7.5 తీవ్రత కలిగిన వరుస భూకంపాలు, ఆ దేశాన్ని ఒక శ్మశానవాటికగా మార్చేశాయి. సంతోషంగా ఉన్న కుటుంబాలను క్షణాల్లో కన్నీటి సముద్రంలో ముంచెత్తాయి. ఇప్పటివరకు 1,450 మంది ప్రాణాలు కోల్పోగా, 3,150 మందికి పైగాచావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు. మృతుల సంఖ్య ప్రతి గంటకు పెరుగుతుండటంతో వెనెజువెలా నేలవిలపిస్తోంది. సాధారణంగా భూకంపం సంభవించిన తర్వాత ప్రాణాలతో బయటపడాలంటే మొదటి 72 గంటలు అత్యంత కీలకం. ఆ సమయం ముగిసినా, కారాబల్లెడా ప్రాంతంలో ఒక అద్భుతం జరిగింది. శిథిలాల కింద చిక్కుకున్న తండ్రి, టీనేజ్ కుమారుడిని రెస్క్యూ బృందాలు ప్రాణాలతో బయటకు తీయగానే, అక్కడ ఉన్న వారందరి కళ్లలోనూ ఆనందబాష్పాలు రాలాయి. చావు అంచుల్లో ఉన్న ఆ తండ్రీకొడుకులు ప్రాణాలతో బయటపడటం ఆ విపత్తులో కనిపించిన ఏకైక వెలుగు రేఖ. కానీ, ఇలాంటి అదృష్టవంతులు ఎంతమంది? 200లకు పైగా భవనాలు నేలమట్టం కాగా, వేలాది మంది శిథిలాల కింద తమ వారి కోసం ఎదురుచూస్తున్నారు.

**సహాయం కోసం చేతులెత్తి.. గాలిస్తూ..**
లాగ్వైరా నగరంలో పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది. సరైన యంత్రాలు లేక, బాధితులు తమ




చేతులతోనే కాంక్రీట్ శిథిలాలను తొలగిస్తూ బంధువులను వెతుకుతున్నారు. ఆహారం దొరకక, నీటి చుక్క కోసం అల్లాడిపోతూ.. ప్రాణాలు కాపాడుకునే క్రమంలో కొందరు సూపర్ మార్కెట్లను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒకవైపు ఆకలి, మరోవైపు గడ్డకట్టే చలి.. అటు పారిశుధ్యం లేక అంటువ్యాధుల భయం. కారకస్ నగరంలోని చాకావో ప్రాంతంలో గల్లంతైన వారి ఫోటోలను డిజిటల్ స్క్రీన్‌లపై చూస్తూ, బంధువులు రోదిస్తున్న దృశ్యాలు హృదయాలను కలచివేస్తున్నాయి.

**ఆర్థిక సంక్షోభంలో.. ఆపన్న హస్తం:**
దశాబ్ద కాలంగా ఆర్థిక సంక్షోభంతో ఇప్పటికే సతమతమవుతున్న వెనెజువెలాకు, ఈ భూకంపం తీరని దెబ్బ. ఆసుపత్రులు, కనీస సదుపాయాలు లేని సమయంలో వచ్చిన ఈ విపత్తు వల్ల దాదాపు 6.7 బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లింది. ఇది ఆ దేశ జీడీపీలో 6 శాతం. ఈ గడ్డుకాలంలో ప్రపంచ దేశాలు మానవత్వంతో కదిలివచ్చాయి. అమెరికా, మెక్సికో సహా 24 దేశాల నుంచి వచ్చిన 2,700 మంది రెస్క్యూ సిబ్బంది, శిక్షణ పొందిన 86 జాగిలాలు రక్షణ చర్యల్లో నిమగ్నమయ్యాయి. "మేము ప్రాణాలు కాపాడటానికి చివరి క్షణం వరకు పోరాడుతాం" అని తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ ప్రకటించినా, శిథిలాల కింద నుంచి వినిపిస్తున్న రోదనలు మాత్రం వెనెజువెలా ఆకాశాన్నితాకుతున్నాయి. ఈ భూకంపం కేవలం భవనాలను మాత్రమే కూల్చలేదు, లక్షలాది మంది ప్రజల ఆశలను, కలలను కూడా నేలమట్టం చేసింది. వెనెజువెలా కోలుకోవడానికి ప్రపంచం ఆశీస్సులు, సహాయం ఇప్పుడు ఎంతో అవసరం.

# చెరుకుంటల భూములు కబ్జా నుండి కాపాడాలి..

## కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 29, నారాయణ ఖేడ్ :**
నారాయణఖేడ్ మండల్ ఖాజీపూర్ గ్రామంలో చెరువుకుంటల భూములను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి అనంతరం ప్రజావాణిలో భాగంగా సబ్ కలెక్టర్ ఉమా హారతి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం ఏరియా కార్యదర్శి రమేష్ బి.ఎస్.పి ఇంచార్జి అనుముల తుకారాం లు మాట్లాడుతూ నారాయణఖేడ్ మండలం కాంజీపూర్ తండా గ్రామపంచాయతీ పరిధిలో సర్వేనెంబర్ -131-బొబ్బిలిచెరువు
సర్వే నంబర్ -83 -గంధం కుంట
సర్వేనెంబర్ -26- పోశమ్మకుంట
సర్వేనెంబర్ -177-సొటకుంట
సర్వేనంబర్-170/1- పుల్చెరువు
రెండు చెరువులు మూడు కుంటలు ఉన్నవి ఇందులో బొబ్బిలి చెరువు పక్కన ఉన్న వ్యవసాయదారులు కొంతమంది 10 ఎకరాల వరకు కబ్జా చేయడం జరిగింది మిగతా చెరువు కుంటలు కొంత వరకు కబ్జా చేసి పంటలు సాగు చేస్తున్న పరిస్థితి ఉంది ప్రస్తుతం వరి పంట వేయడం జరిగింది. ప్రస్తుతం ఇంకా కబ్జా చేస్తూ (మట్టి) మొరం వేస్తున్న పరిస్థితి ఉంది ఇంతకుముందు కూడా అధికారుల దృష్టికి తీసుకొచ్చిన ఇప్పటివరకు సర్వే చేయకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదు ఇప్పటికైనా



చెరువుకుంట భూములపై సర్వే చేసి చెరువు కుంటలు అక్రమంగా కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోని చెరువు కుంట లా భూముల ను కాపాడాలని అన్నారు. లేనియెడల గ్రామస్తులతో ఉద్యమాలు దీక్షలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భాస్కర్ రామ్ లాల్ సంతోష్ రమేష్ బి ఎస్.పి నాయకులు ఖాసయ్య ఉన్నారు.

# ఒకరి ధనం ఇంకొక్కరిది ప్రాణం

**రాయిపల్లిలో యువత ఆధ్వర్యంలో విజయవంతంగా రక్తదాన శిబిరం**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 29, నారాయణ ఖేడ్ :**
సంగారెడ్డి జిల్లా మనూర్ మండలం, రాయిపల్లి గ్రామంలో యూత్ ఫర్ హ్యూమానిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం నాడు రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో



రక్తదానం పట్ల అవగాహన పెంపొందించడం, అత్యవసర పరిస్థితుల్లో రక్తం కొరతను తగ్గించడం మరియు సమాజ సేవలో యువత ముందుండేలా ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ శిబిరంలో దాదాపు 25 మంది స్థానిక యువత స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలిచారు. రక్తదానం చేయడం ద్వారా అనేక మంది ప్రాణాలను కాపాడవచ్చని, ప్రతి ఆరోగ్యవంతమైన వ్యక్తి క్రమం తప్పకుండా రక్తదానం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమం లో ఉత్తమ రక్త ధాత డా. డి ఓం ప్రకాష్ మాట్లాడుతూ యువకులు అందరూ ఇలాంటి కార్యక్రమం లో పాల్గొని అనేకులకు ఆదర్శనంగా ఉండాలని ప్రకాష్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జాకీర్, అసద్, హాశం, అహ్మద్, రెహ్మాన్, ఇర్ఫాన్, అమీర్, ఇస్మాయిల్, ఓం ప్రకాష్, ప్రశాంత్, జుబేర్, రిజ్వాన్, అమన్, ఆసిఫ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. యూత్ ఫర్ హ్యూమానిటీ అసోసియేషన్, రాయిపల్లి.

# మున్సిపల్ కార్మికులందరికీ జీతాలు పెంచాలి





**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 29, నారాయణ ఖేడ్ :**
మున్సిపల్ కార్మికులందరికీ పర్మినెంట్ చేయాలని కనీస వేతనాలు 26,000 ఇవ్వాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఎమ్మెల్యే కి మరియు మున్సిపల్ చైర్మన్ కి సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు యూనియన్ డివిజన్ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ నారాయణఖేడ్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులందరికీ పర్మినెంట్ చేయాలని పెరుగుతున్న ధరలకు అనుకునంగా వేతనం 26,000 ఇవ్వాలని రెగ్యులర్గా పీయఫ్ అమలు చేయాలని ప్రమాద బీమా రిటైర్మెంట్ పింఛన్ లాంటి సౌకర్యాలు కల్పించాలని ఇతర మున్సిపాలిటీలో డ్రైవర్స్ కి వేతనం19,500 అమలు చేస్తున్నారు కావున నారాయణఖేడ్ మున్సిపాలిటీలో కూడా 19,500 అమలు చేయాలని ప్రతి ఆదివారం మరియు ప్రతి పండగకి సెలవులు ప్రకటించాలని ప్రతినెల ఆరోగ్య సమస్య తో బాధపడుతున్న మహిళా కార్మికులకు నెలలో మూడు రోజులు సెలవులు ఇవ్వాలని పట్టణ అభివృద్ధి దశగా కార్మికులను పెంచుకోవాలని ఇట్టి విషయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు రవి సాయిల్ ప్రవీణ్ నాగన్న తదితరులున్నారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2026 అమలు సమీక్షపై వీడియో కాన్ఫరెన్స్




**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 29, శేరిలింగంపల్లి :**
తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి అధ్యక్షతన నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు శేరిలింగంపల్లి ఇఆర్వో / జోన్ జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్ హాజరయ్యారు. ఈ సమావేశంలో 052 – శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ సహాయ ఎన్నికల నమోదు అధికారులు (ఎ.ఇ.ఆర్.ఓ'ఎస్) మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2026 అమలును సమీక్షించడమే ఈ వీడియో కాన్ఫరెన్స్ ముఖ్య ఉద్దేశం. ఎస్ ఐ ఆర్ –2026 సమర్థవంతంగా నిర్వహించేందుకు ముఖ్య ఎన్నికల అధికారి జారీ చేసిన ఆదేశాలు, మార్గదర్శకాలను సమావేశంలో వివరంగా సమీక్షించారు. అనంతరం, సంబంధిత అధికారులందరూ నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా రివిజన్ ప్రక్రియను కచ్చితంగా నిర్వహించాలని ఆదేశించారు. ఓటర్ల జాబితా సవరణలో ఖచ్చితత్వం, పారదర్శకత పాటించడంతో పాటు అన్ని కార్యకలాపాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.

## నిజాంపేట్ సర్కిల్‌లో రెండు వాటర్ సర్వీస్ రిజర్వాయర్ల నిర్మాణానికి

# ప్రభుత్వ భూమి కేటాయించాలని ప్రజావాణిలో ఫిర్యాదు

**కుత్బుల్లాపూర్, జూన్ 29, హైదరాబాద్ పల్స్ న్యూస్ :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో నిజాంపేట్ సర్కిల్‌లో రెండు వాటర్ సర్వీస్ రిజర్వాయర్ల నిర్మాణం కోసం ప్రభుత్వ భూమిని కేటాయించాలని కోరుతూ ఆకుల సతీష్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ, నిజాంపేట్ సర్కిల్‌లో వేగంగా పెరుగుతున్న జనాభా కారణంగా భవిష్యత్‌లో తాగునీటి అవసరాలు మరింత పెరిగే అవకాశముందని తెలిపారు. ప్రస్తుతం 5 లక్షలకు పైగా జనాభా ఉన్న ఈ ప్రాంతంలో త్వరలోనే 7 లక్షలకు పైగా జనాభా చేరుకునే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు తీసుకోవడం అత్యవసరమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నిజాంపేట్ సర్వే నెం 334లో 2 ఎకరాలు, గాజుల రామారం సర్వే నెం 307లో 2 ఎకరాల ప్రభుత్వ భూమిని హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు కు కేటాయించి రెండు వాటర్ సర్వీస్ రిజర్వాయర్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఎత్తైన ప్రదేశాల్లో రిజర్వాయర్లు నిర్మించడం ద్వారా గురుత్వాకర్షణ (గ్రావిటీ) విధానంలో నీటి సరఫరా చేయవచ్చని దీనివల్ల విద్యుత్ వినియోగం, నిర్వహణ వ్యయాలు తగ్గడంతో పాటు ప్రజలకు మెరుగైన ఒత్తిడితో నిరంతరాయంగా మంచినీటి సరఫరా అందించవచ్చని వివరించారు మంచినీటి సమస్యలు వచ్చిన తర్వాత పరిష్కరించడం కంటే భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే తగిన మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని ఆకుల సతీష్ అన్నారు. ప్రజలకు దీర్ఘకాలిక తాగునీటి



భద్రత కల్పించే ప్రతి కార్యక్రమానికి తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ వినతిపై జిల్లా యంత్రాంగం సానుకూలంగా స్పందించి, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ భూమి కేటాయింపు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అంకం సతీష్, చిన్న ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బాలల సంరక్షణ కై అన్ని డిపార్ట్మెంట్లు సమన్వయంతో పని చేయాలి

### ఆపరేషన్ ముస్కాన్ పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 29, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
జనవరి 1వ తారీఖు నుండి నెల రోజుల పాటు నిర్వహించబడే ఆపరేషన్ ముస్కాన్ -12 వ విడత కార్యక్రమంపై కొత్తగూడెం జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో సోమవారం కాన్ఫరెన్స్ హాల్ నందు అధికారులతో సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ విభాగం, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ,చైల్డ్ హెల్ప్ లైన్1098, కైలాష్ సత్యర్థి చిల్డ్రన్ ఫౌండేషన్ ఎన్జీవో, విద్యాశాఖ, వైద్య శాఖ,కార్మిక శాఖకి చెందిన అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ హాజరై ఆపరేషన్ ముష్కన్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా ఆపరేషన్ స్మైల్ అండ్ ముస్కాన్ భారతదేశ వ్యాప్తంగా తప్పిపోయిన పిల్లలను, భిక్షాటన చేయుచున్న పిల్లలను, నిరాదరణ కలిగిన పిల్లలకు, బాల కార్మికులను సంరక్షించే ప్రాథమిక ఉద్దేశాలతో నిర్వహించడం జరుగుతుందని ఈ యొక్క కార్యక్రమం వలన బాధితులైన పిల్లల్ని సంరక్షించి వారి కుటుంబాలకు అప్పగించడం జరుగుతుందని. ఈ సంవత్సరము 12 వ విడత ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని జులై 1 తారీకు నుంచి 31వ తారీకు వరకు జిల్లా పరిధిలో నిర్వహిస్తు బాలల సంరక్షణ కొరకు ప్రత్యేకంగా పోలీస్ టీం లను ఏర్పాటు చేయడం జరిగిందని, అంతేగాక హాజరైన అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలని సూచనలు చేశారు. కొత్తగూడెంజిల్లా పరిధిలో ఎవరైనా 18 సంవత్సరాలలోపు పిల్లల్ని హింసించిన, భిక్షాటన చేపించిన, పిల్లల్ని బాల కార్మికులు గా మార్చిన అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారము కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ యొక్క కార్యక్రమంలో నందు కొత్తగూడెం డిసిఆర్బి




డిఎస్పి మల్లేష్ స్వామి, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ స్వర్ణలత లెనినా, డీసీపీవో హరి కుమారి, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ రాము, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్స్ నాగరాజు, శాస్త్రి, ఏసుపాదం, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ డిస్టిక్ కో ఆర్డినేటర్ సైదులు, కేఎస్సిఎఫ్ కో ఆర్డినేటర్ రాజేష్, కమిటీ మెంబెర్స్, ఎస్సైలు రమాదేవి, రాంబాబు, రామ్మూర్తి, రావూఫ్, వెంకన్న, సారంగపాణి, లక్ష్మణ్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి అధికారుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

**సంస్థను కాపాడుతున్న అధికారుల పట్ల నిర్లక్ష్య వైఖరి వీడాలి.**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.**

**అధికారుల నిరసన దీక్ష శిభిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించిన కూనంనేని.**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 29, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
సింగరేణి అధికారుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, వారి పోరాటానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. అఖిల భారత బొగ్గుగనుల



అధికారుల సంఘం (ఐఎంఓఏ) సింగరేణి శాఖ ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట సోమవారం అధికారులు నిరసన దీక్ష చేపట్టారు. ఈ దీక్షా శిబిరాన్ని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సందర్శించి వారికి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రింబవళ్లు శ్రమించి సింగరేణి సంస్థను లాభాల బాటలో నడిపిస్తున్న అధికారుల పట్ల యాజమాన్యం, ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరి వీడాలన్నారు. అధికారుల పే-రివిజన్, అలవెన్సులు, పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లాభాల్లో వాటా, మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి అధికారుల సమస్యలపై చొరవ చూపాలని, లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, నాయకులు వంగ వెంకట్, జె గట్టయ్య,కిష్టాఫర్ తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్థాన్ తో చర్చలు..! తేల్చి పడేసిన భారత్..!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 29 :**
భారత్- పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతూనే ఉన్నాయి. గతేడాది ఏప్రిల్ 22 న పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది టూరిస్టులు ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో అందుకు ప్రతీకారంగా పాకిస్థాన్ పై భారత్ ఆపరేషన్ సింధూర్ చేపట్టింది. పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్ లోని కీలక ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. వందలాది మంది టెర్రరిస్టులను హతమార్చింది.అలాగే పాకిస్థాన్ పై వాణిజ్యం పరంగా కఠిన చర్యలు తీసుకుంది. అలాగే సింధూ నదీ జలాల పంపిణీని సైతం నిలిపి వేసింది. ఈ క్రమంలో ఇటీవల పాకిస్థాన్- భారత్ మధ్య అనధికారిక చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. ఈ చర్చలకు రిటైర్డ్ డిప్లోమాట్స్, మిలిటరీ అధికారులు పాల్గొంటున్నారు. అయితే ఈ చర్చలపై భారత ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ చర్చలకు కొన్ని ప్రైవేట్ సంస్థలు ప్రాతినిధ్యం వహించాయని ఇందులో పాల్గొన్నవారు



వారికోసం మాత్రమే చర్చించుకున్నారని భారత ప్రభుత్వం తరఫున ఈ చర్చలు జరగలేదని క్లారిటీ ఇచ్చారు. ఈ చర్చలకు కేంద్రానికి ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు.భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి ప్రస్తుతం సీషెల్స్ పర్యటనలో ఉన్నారు. అక్కడినుంచే ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. గతవారం కొలంబోలో భారత్- పాకిస్థాన్ మధ్య జరిగిన ట్రెర్ 2 అనధికారిక చర్చలపై క్లారిటీ ఇచ్చారు. ఈ చర్చల్లో రిటైర్డ్ మిలిటరీ అధికారులు, డిప్లోమాట్స్, రాజకీయనేతలు రీజినల్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్ లో భాగంగా పాల్గొన్నారని అన్నారు. " ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో ఇలాంటి అనేక సమావేశాలు జరుగుతుంటాయి. అనేక సబ్జెక్ట్ లపై ఈ చర్చలు ఉంటాయి. ఇందులో కొత్తదనం ఏమీ లేదు. ఈ కార్యక్రమాల్లో ఎలాంటి ప్రత్యేకత లేదు" అని విక్రమ్ మిస్రి స్పష్టం చేశారు.తమకు తెలిసినంత వరకూ ఇవి ప్రైవేట్ సమావేశాలు మాత్రమేనని వీటిని కొన్ని ప్రైవేట్ సంస్థలు మాత్రమే నిర్వహించాయని ఇందులో ఎలాంటి అధికారిక యంత్రాంగం పాల్గొనలేదని తెలిపారు. తాను పాకిస్థాన్ ప్రభుత్వం గురించి మాట్లాడనని స్పష్టం చేశారు విక్రమ్ మిస్రి. భారత్ విషయానికి వస్తే.. ఈ సమావేశాలకు భారత్ ఎలాంటి మద్దతు ఇవ్వలేదని క్లారిటీ ఇచ్చారు.ఈ సమావేశంలో పాల్గొన్న వాళ్లు తమ వ్యక్తిగత అభిప్రాయాలను మాత్రమే స్పష్టం చేశారని పేర్కొన్నారు. ఇక దేశంలోని రిటైర్డ్ మిలిటరీ అధికారులు, డిప్లోమాట్స్, రాజకీయనేతలు, సివిల్ సొసైటీ సభ్యులు సమావేశమై సమస్యలపై చర్చించడాన్ని ట్రాక్ 2 డిప్లామసీగా పిలుస్తుంటారని నిపుణులు చెబుతున్నారు.

# ప్రకృతి ప్రేమికుడికి అరుదైన గౌరవం

### సూర్యచంద్ర కల్చర్ ఆర్గనైజర్ వారు సేవ శిరోమణి అవార్డు పర్యావరణ సామాజికవేత్తకు ఘనంగా సన్మానం



**కుత్బుల్లాపూర్, జూన్ 29, హైదరాబాద్ పల్స్ న్యూస్ :**
ఈ అవార్డు కార్యక్రమంలో న్యాయమూర్తి మధుసూదన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేస్తూ అనుభవమున్న పనిని ఎన్నుకొని ముందుకు సాగాలని న్యాయాన్ని గౌరవిస్తూ యువత ముందుకు సాగాలని సాయి శక్తుల ఇతరులకు సహాయ పడాలని అన్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త చెల్లా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ యువత మంచి చదువులు చదువుకొని టెక్నికల్ విద్య నేర్వాలని ప్రతి మందికి ఉపాధి కల్పించే ఆలోచన ఉండాలని యోగా ఒక దినచర్యగా పాటించాలని యోగ వల్ల సర్వరోగ నివారిణి అవుతుందని యోగాన్నిపులను కొనియాడుతూ యోగ చేస్తున్నటువంటి విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎండి హమీద్ రిటైర్డ్ ఎక్సైజ్ సిఐ, జ్యోతిష్కురాలు భాగ్యలక్ష్మి పాల్గొని రవీందర్ చేస్తున్నటువంటి సామాజిక సేవను గుర్తు చేసుకుంటూ ప్లాస్టిక్ పై నిరంతరం పోరాడుతూ ప్రతి పాఠశాలకు వెళ్లి ఈత ఒక సాధన అని పిల్లలకు అవగాహన కల్పిస్తూ నీటిని పొదుపుగా వాడాలని ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత ఉండాలని అవగాహన కల్పిస్తున్నటువంటి రవీందర్ ముదిరాజ్ ని ఘనంగా సన్మానించి సేవ శిరో శిరోమణి అవార్డు అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ నాకు బాధ్యత పెరిగిందని ఇకముందు సమాజ సేవకు కొద్ది సమయం కేటాయిస్తానని అందరి సహకారం ఉంటే ఏ పనైనా సాధించవచ్చు అని, ప్రతి మనిషికి పట్టుదల కసి ఉండాలని రవీందర్ ముదిరాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్త చల్ల రాజశేఖర్ రెడ్డి, జ్యోతిష్యులు భాగ్యలక్ష్మి రెడ్డి రిటైర్డ్ సీఐ ఎక్సైజ్ ఎండి హమీద్ పాలుకొన్నారు.




# ఆరోగ్య భద్రతకు సీఎం రిలీఫ్ ఫండ్.. పేదల ఆరోగ్యానికి అండగా బీఆర్ఎస్ వీరారెడ్డి నరేందర్ రెడ్డి




**కుత్బుల్లాపూర్, జూన్ 29, హైదరాబాద్ పల్స్ న్యూస్ :**
అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఎదురుచూస్తున్న నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ, బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి ( సీఎంర్ఫ ) ద్వారా మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసీ పత్రాలను చింతల్‌లోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జీడిమెట్ల 132వ డివిజన్‌కు చెందిన 16 మంది లబ్ధిదారులకు 5,22500 విలువగల చెక్కులను బి ఆర్ స్ నాయకులు అందజేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వీరారెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ" పేద ప్రజల ఆరోగ్య భద్రతే మా ప్రధాన లక్ష్యం. ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా నిలవడం మా బాధ్యత. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అనేక నిరుపేద కుటుంబాలకు మెరుగైన వైద్యం అందేలా కృషి చేస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ప్రజలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములై సేవ చేయడమే మా ధ్యేయం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

హైదరాబాద్ పల్స్

# హాఫీజ్‌పేట్ 236 డివిజన్‌లో డ్వాక్రా మహిళలకు ఉచిత చీరల పంపిణీ

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 29, శేరిలింగంపల్లి:**



తెలంగాణ ప్రభుత్వ మహిళా సంక్షేమ పథకాల్లో భాగంగా హాఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని డ్వాక్రా పొదుపు సంఘాల మహిళా సభ్యులకు ఉచిత చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సిఓ రుక్మిణి, అధ్యక్షురాలు అమరావతి, మరియు ఆర్పీ పుష్ప ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాఫీజ్‌పేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ విచ్చేసి, వారి చేతుల మీదుగా మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గౌతమ్ గౌడ్ మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని పేర్కొన్నారు. మహిళల అభ్యున్నతికి, స్థానిక కాలనీల అభివృద్ధికి ఎల్లప్పుడూ తన వంతు పూర్తి సహకారం ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. నాణ్యమైన చీరలను అందుకున్న డ్వాక్రా మహిళలు ప్రభుత్వం మరియు బాలింగ్ గౌతమ్ గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ గౌడ్, ఎస్ కే జమీర్, సయ్యద్ సాదిక్, సయ్యద్ అసద్, అంజద్ మరియు అధిక సంఖ్యలో డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# సింగరేణి చరిత్రలో మొట్టమొదటిసారి అధికారుల నిరాహార దీక్షలు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 29, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
సింగరేణి అధికారుల బ్లాక్ బ్యాడ్జీలు ధరించి, పే అప్ గ్రడేషన్, పి.ఆర్.పి తదితర సమస్యలపై సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు సమావేశమై నినాదాలు ఇవ్వడం జరిగింది. సింగరేణి అధికారుల దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న పే అప్ గ్రడేషన్ పి.ఆర్.పి.పెర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే) తదితర న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, సి ఎం ఓ ఏ ఐ ఎస్ సీ సి ఎల్ శాఖ ఆధ్వర్యంలో గత 17, 19, 22 జూన్ 2026 తేదీలలో భారీ ర్యాలీ, మహా ధర్నా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ప్రతిరోజు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై సాయంత్రం హెడ్ ఆఫీస్ ముందు, మా అధికారులకు కోల్ ఇండియా అధికారులకు వర్తించే అన్ని సౌకర్యాలు మాకు కూడా వర్తింపజేయాలని నినాదాలు చేయడం జరిగింది. ఈ ఆందోళన కార్యక్రమాల అనంతరం కూడా సంబంధిత యాజమాన్యం ప్రభుత్వ స్థాయిలో ఎలాంటి సానుకూల స్పందన లభించకపోవడం పట్ల అధికారుల్లో తీవ్ర ఆవేదన నెలకొంది. ఈ నేపథ్యంలో అధికారుల సమస్యలు, ప్రస్తుత పరిస్థితులు భవిష్యత్ కార్యాచరణను మీడియా ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నాం. సింగరేణి అన్ని ఏరియాలలో సోమవారం రోజు నుండి రిలే నిరాహార దీక్ష సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు, అన్ని ఏరియాలలోని జిఎం ఆఫీస్ ల ముందు రెలే హుంజర్ స్ట్రైక్ చేస్తామని పత్రికాముఖంగా తెలియజేస్తున్నాము.

# సర్పంచ్ సేవలను కొనియాడుతూ.. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మీడియా సభ్యులు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 29, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
మన భద్రాద్రి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వెల్ఫేర్ సొసైటీ ప్రెస్ క్లబ్ సభ్యులు సారపాక మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శివరామ్ కిషోర్ నాయక్ను ఆయన జన్మదినం సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రజాసేవలో మరింత ముందుకు సాగుతూ, గ్రామ అభివృద్ధికి విశేష సేవలు అందించాలని ఆకాంక్షించారు. అలాగే ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండి చిరకాలం ప్రజలకు సేవ చేసే అవకాశం కలగాలని అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మన భద్రాద్రి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు ఏడరీ రమేష్, ఉపాధ్యక్షుడు శనగా మల్లేష్, కార్యదర్శి రవినాథ్, సభ్యులు నరసింహారావు, ప్రసాదు, శివరాం తదితరులు పాల్గొని సర్పంచ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది.

# విద్యా హబ్ గా మారనున్న కొత్తగూడెం జిల్లా కేంద్రం

**యంగ్ ఇండియా స్కూల్ కొత్తగూడెం నియోజకవర్గానికి కీర్తి పతాక**

**రూ.200 కోట్లతో అత్యాధునిక హంగులతో యంగ్ ఇండియా స్కూల్**

**25 ఎకరాల భారీ విస్తీర్ణంలో నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయి**

**అన్ని వర్గాలకూ ఒకే క్యాంపస్ విద్య ఆలోచన అభినందనీయం**

**వచ్చే విద్యాసంవత్సరంలో అందుబాటులోకి యంగ్ ఇండియా స్కూల్**

**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**





**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 29, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఏర్పాటు కానున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కొత్తగూడెం నియోజకవర్గానికి ఒక కీర్తి పతాక అని, ఈ స్కూల్ ఏర్పాటుతో కొత్తగూడెం జిల్లా కేంద్రం గొప్ప విద్యా హబ్‌గా మారబోతోందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. నియోజకవర్గంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణ పనులను సోమవారం ఆయన అధికారులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, స్థానిక నేతలతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. కులమతాలకతీతంగా అన్ని వర్గాల విద్యార్థులకూ ఒకే క్యాంపస్ లో విద్యను అందించాలనే ప్రభుత్వ ఆలోచన ఎంతో అభినందనీయమని అన్నారు. ఈ ప్రాజెక్టు కింద కొత్తగూడెం క్యాంపస్ లో రూ. 200 కోట్ల అంచనా వ్యయంతో అత్యంత అత్యాధునిక హంగులతో ఈ స్కూల్ పనులు శరవేగంగా సాగుతున్నాయన్నారు. 25.475 ఎకరాల భారీ విస్తీర్ణంలో, 5,38,246 చదరపు అడుగుల ప్లింత్ ఏరియాతో నిర్మిస్తున్న ఈ భారీ నిర్మాణాల్లో అకడమిక్ బ్లాక్, జూనియర్, సీనియర్ హాస్టల్ బ్లాకులు, డైనింగ్, కిచెన్ లతో పాటు సిబ్బంది కోసం క్వార్టర్లను నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. వచ్చే విద్యాసంవత్సరం నాటికి ఈ సరికొత్త స్కూల్ ను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా నిర్దేశించుకొని పర్యవేక్షిస్తున్నామని, తెలిపారు. ఈ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం బోధనతో పాటు డిజిటల్ స్మార్ట్ క్లాస్ రూమ్‌లు, కంప్యూటర్ సెంటర్లు, సైన్స్ ల్యాబ్‌లు, 5000 పైగా పుస్తకాలతో కూడిన డిజిటల్ లైబ్రరీలను ఇక్కడ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. విద్యార్థుల శారీరక, మానసిక వికాసం కోసం 200 మీటర్ల రన్నింగ్ ట్రాక్, క్రికెట్ గ్రౌండ్, వాలీబాల్, బాస్కెట్ బాల్, కబడ్డీ కోర్టులను ప్రత్యేకంగా నిర్మిస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా, పర్యావరణ హితంగా ఉండేలా సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్, సౌర, పవన విద్యుత్ వ్యవస్థలను, నీటి సంరక్షణ కోసం రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ విధానాలను ఇక్కడ అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలో రవాణాసౌకర్యాన్ని మెరుగుపర్చేందుకు నిరంతరం కృషి చేస్తున్నానని, ఇప్పటికే రోడ్లు, బ్రిడ్జీలు, అండర్ బ్రిడ్జీలు, ఓవర్ బ్రిడ్జీలు, ఔటర్ రింగు రోడ్లు కొన్ని నిర్మాణ దశలో ఉండగా, మరికొన్నింటికీ మంజూరు లభించిందని తెలిపారు. అన్ని కులాలవారికి 17 కమ్యూనిటీహాలు మంజూరు చేయడం జరిగిందని, ఎయిర్పోర్టు, అంతర్జీతీయ క్రికెట్ స్టేడియం, క్రీడామైదానాలు, జిమ్ ఏర్పాటు కాబోతున్నాయని తెలిపారు. నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అగ్రగామిగా నిలబెట్టేందుకు శక్తివంచ లేకుండా కృషి చేస్తున్నట్లు తెలిపారు. విలేకర్ల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్, కమిషనర్ సుజాత, డీఈవో వాసంతి, పాఠశాలల భవనాల పర్యవేక్షణ అధికారి వెంకటేశ్వర్ రావు, వివిధ శాఖల అధికారులు హేమచంద్ర రావు, రాజగోపాల్, నాయకులు వాసిరెడ్డి మురళి, యూసుఫ్, ధర్మరాజు, కార్పొరేటర్లు ఎర్రబెల్లి శంకర్, దుర్గ, సుధాకర్, పద్మ, ఆకాంక్ష, హిమశ్రీ, బండి నర్సింహా, విజయ్, తులశమ్మ, సహేరా, కళావతి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శివ దుర్గా ఎల్లమ్మ తల్లి దేవాలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం

**ఓల్డ్ బోయినపల్లి, జూన్ 29, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :**
మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ సికింద్రాబాద్ సర్కిల్ 3 ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ 264 లో గల హస్మాత్ పేట్ చౌరస్తా వద్ద ఉన్నటువంటి మణికంఠ కన్స్ట్రక్షన్స్ ప్రక్కన స్థలంలో శ్రీ శివ దుర్గా ఎల్లమ్మ తల్లి దేవాలయంలో గణపతి,నవగ్రహ,శివ దుర్గా ఎల్లమ్మ తల్లి, ఆంజనేయ స్వామి విగ్రహల ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమం స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ పరాభవ నామ సంవత్సర నిజ జ్యేష్ఠ శుద్ధ ద్వాదశి శుక్రవారం అనగా 26-06-2026 నుండి చతుర్దశి ఆదివారం అనగా 28-06-2026 వరకు అంగ రంగా వైభవంగా ఆలయ ధర్మకర్త దండుగుల యాదగిరి ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆలయ దర్శనం చేసుకున్నారు. వేద పండితుల మంత్రోచ్ఛరణాల మధ్య తేదీ 26-06-2026 శుక్రవారం ఉదయం 8 గంటల 30 నిమిషాలకు గణపతి పూజ పుణ్యా హావాచనం, పంచగవ్య మేళన ప్రశాన, ఋత్విక్ వరణం, మండపారాధన, యాగశాల ప్రవేశం, జలధివాసం, తేదీ 27-06-2026 శనివారం సాయంత్రం 5 గంటల 30 నిమిషాలకు స్థాపిత దేవత పూజ, మూలమంత్ర హావనం, శయ్యాధివాసం, పుష్పాధివాసం,శ్రీ నృసింహ భారతి స్వామి(పుష్పగిరి శారద లక్ష్మీ నృసింహ పీఠం )వారి కరకములచే యంత్ర ప్రతిష్ట చేసారు.అనంతరం లాలీ నిధి నృత్య అకాడమీ వారిచే భక్తి నృత్య ప్రదర్శన, తేదీ 28-06-2026 ఆదివారం ఉదయం 11 గంటల 23 నిమిషాలకు జేష్ఠ నక్షత్రయూక్త సింహ లగ్న పుష్కంశం నందు శ్రీ శివ దుర్గ ఎల్లమ్మ దేవాలయ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, దండుగుల యాదగరి కుటుంబ సభ్యులు, బోయినపల్లి ఆర్య వైశ్య సంఘము సభ్యులు, వాసవి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, ఆర్య వైశ్య సంఘము మహిళ సభ్యులు, అపార్ట్మెంట్ వాసులు, హస్మాత్ పేట్ ప్రాంత భక్తులు పాల్గొన్నారు.



# ఇంద్రేశంలో "ది మాస్టర్ మైండ్స్" స్కూల్ ప్రారంభోత్సవం

## మెదక్ ఎం.పి రఘునందన్ రావు ముఖ్య అతిథి






**పటాన్ చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 29 :**
సంగారెడ్డి జిల్లా, పటాన్ చెరు నియోజకవర్గం, ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని ఆర్కే నగర్ కాలనీలో స్వదేశీ ప్రైవేట్ విద్యాసంస్థ "ది మాస్టర్ మైండ్స్" పాఠశాలను గురువారం అధికారికంగా ప్రారంభించారు. ప్రధాన అతిథిగా మెదక్ ఎంపీ ప్రతినిధి రఘునందన్ రావు పాల్గొని పాఠశాల కార్యాచరణానికి ప్రారంభ ధ్వని పలికారు. పాఠశాల చైర్మన్ డాక్టర్ రాజు, స్థానిక మునిసిపల్ చైర్ పర్సన్ ప్రేమిల, వైస్ చైర్మన్ హరీష్ రెడ్డి, కౌన్సిలర్లు శివకుమార్ గౌడ్, హర్ష్ రెడ్డి, అంతి రెడ్డి, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, నిజాంబాద్ బిజెపి నాయకుడు శ్రీనివాస్ తదితరులు కార్యక్రమాన్ని ఉద్వఘాటించారు. ప్రారంభోత్సవంలో విద్యాభివృద్ధి పై జోరుగా దృష్టి ప్రారంభ సంభాషణలో ఎంపీ రఘునందన్ రావు ఉద్వేగంగా మాట్లాడుతూ, స్థలీయ స్థాయిలో బాల్యానికి మంచి విద్యా అవకాశాలను కల్పించడం కీలకమన్నారు. ఆయన పేర్కొన్నారు – ప్రతి తల్లి, తండ్రి కోరేది ఒక్కటే: తమ పిల్లలకు ఉత్తమ విద్య, భరోసాదాయకమైన భవిష్యత్తు. ఈ పాఠశాల ఆ ప్రాంతంలోని విద్యార్దులకు ఉత్తమ ప్రమాణములైన విద్యా మానవ వనరులను అందించి, వారివారు ఆకాంక్షల్ని నెరవేర్చే విధంగా పనిచేయాలని ఆయన ఆశా వ్యక్తం చేశారు. నైతిక విలువలు, విద్యా గుణాత్మకత రెండింటినీ సమంగా నేర్పాలిపాఠశాల చైర్మన్ డా. రాజు మరియు స్థానిక నాయకులు పాఠశాల విద్యా విధానంపై హైలైట్ చేస్తూ, సుదీర్ఘ భవిష్యత్తుకు విద్య మాత్రమే కాదు, మంచి సంస్కారాలు కూడా ముఖ్యమని అన్నారు. వారు చెప్పారు – ప్రైవేట్ స్కూల్‌లలో మంచి విద్యా ప్రమాణాలతో పాటుగా విద్యార్థులలో నీతిమూల్యాలు, క్రమశిక్షణతో, సామాజిక బాధ్యతలకు బలాన్ని ఇస్తాము. స్థానిక స్థాయిలో తల్లితల్లుల ప్రతిభ, భాగస్వామ్యంతో పాఠశాల సమగ్ర అభివృద్ధికి పని చేయబోతోంది. స్థానిక ప్రజలు, పాఠశాల సిబ్బంది ఉత్సాహపూరితంగా పాల్గొనారు ప్రారంభోత్సవానికి పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లితండ్రులు, స్థానిక యువ నేతలు, పాఠశాల యాజమాన్య సభ్యులు పెద్ద ఎత్తున హాజరై, పాఠశాల ప్రారంభం పై సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విద్యార్థుల సంక్షిప్త కళా ప్రదర్శనలు, పాఠశాల పరిచయం, భవితవ్య ప్రణాళికల గురించి వివరాలు చెప్పే సెషన్లు నిర్వహించబడ్డాయి. ప్రాథమిక వివరాలు పాఠశాల పేరు: ది మాస్టర్ మైండ్స్ స్కూల్ : ఆర్కే నగర్ కాలనీ, ఇంద్రేశం మునిసిపాలిటీ, పటాన్ చెరు నియోజకవర్గం, సంగారెడ్డి జిల్లాముఖ్య అతిథి: మెదక్ ఎంపీ రఘునందన్ రావుఇతర ముఖ్య అతిథులు : డా. రాజు (చైర్మన్), ప్రేమిల (మునిసిపల్ చైర్ పర్సన్), హరీష్ రెడ్డి (వైస్ చైర్మన్), శివకుమార్ గౌడ్, హర్ష్ రెడ్డి, అంతి రెడ్డి, మెట్టు కుమార్ యాదవ్, నిజాంబాద్ శ్రీనివాస్ (బిజెపి) పాల్గొన్నవారు. స్థానిక నాయకులు, పాఠశాల సిబ్బంది, తల్లితండ్రులు, విద్యార్థులు పాఠశాల యజమాన్యం ప్రతిపాదనలు. ఆధునిక కోర్సులు, నైతిక బోధన, ఆచరణాత్మక కారిక్యులం, సామాజిక స్పందన కార్యక్రమాలు అమలు చేయాలని ప్రకటించారు. వారు స్థానిక సమాజంతో కలిసి పాఠశాలను ఒక విద్యా కేంద్రంగా తీర్చిదిద్దాలని సంకల్పించారు.

**అభివృద్ధి దిశగా మరో అడుగు:**

స్థానికులు సంతోషం వ్యక్తంప్రారంభోత్సవం అనంతరంగా స్థానిక నివాసితులు మరియు తల్లితండ్రులు పాఠశాల ప్రారంభంపై ఆనందం ప్రకటించారు. వారు చెప్పినట్టు – "ఇక్కడ పిల్లలు మంచి ప్రమాణాలైన విద్య తో పాటు మంచి విలువలు నేర్చుకుంటే గ్రామ పరిధిలోనే కుటుంబాల భవిష్యత్తు మెరుగుపడుతు

# నిస్వార్థ నాయకులను సమాజానికి అందించిన మాతృమూర్తికి ఘన నివాళి

**హైదరాబాద్ పల్స్, జూన్ 29, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :** నిస్వార్థ నాయకులను సమాజానికి అందించిన మాతృమూర్తి మేకపోతుల కమలమ్మ చిత్రపటానికి బీసీ పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర చైర్మన్ బాలగాని బాలరాజ్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దుర్గయ్య గౌడ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల రమణ, శ్రీనివాస్, వీరలక్ష్మి తదితర కుటుంబ సభ్యులను వారి స్వగ్రామమైన డోర్నకల్ మండలం గొల్లచర్లలో సోమవారం పరామర్శించారు. అనంతరం




వారు మాట్లాడుతూ, జననం--మరణం ప్రతి మనిషి జీవితంలో సహజమైనవేనని, అయితే జీవించిన కాలంలో మంచి విలువలు, మానవత్వం, మాట, మర్యాద, సేవా భావంతో సమాజంలో నిలిచిపోవడమే గొప్పదని అన్నారు. అలాంటి ఉన్నత విలువలను తన సంతానానికి నేర్పి, సమాజ సేవకు అంకితమైన నాయకులను తీర్చిదిద్దిన గొప్ప తల్లి మేకపోతుల కమలమ్మ అని కొనియాడారు. ఇలాంటి మహనీయురాలికి విప్లవ అభివందనాలు తెలియజేస్తూ, మళ్లీ జన్మ ఉంటే ఆమె కడుపునే పుట్టాలని కోరుకుంటున్నామని భావోద్వేగంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గంధసిరి శ్రీనివాస్, మోటపోతుల ఓదేశు, మౌలానా తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న స్నేహితుడుకు అండగా నిలిచిన చిన్ననాటి స్నేహితులు

### 55 వేల రూపాయలు ఆర్థిక సహాయం

### మూడు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేత

### మేమున్నామంటూ కుటుంబానికి భరోసా

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 29, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం, సారపాకలో జూన్ 9 న ద్విచక్ర వాహన ప్రమాదంలో చెలికాని ప్రవీణ్ కొడుకుని కోల్పోయాడు. క్రిటికల్ కండిషన్ నుండి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న ప్రవీణ్ కు 1999-2000 వ సంవత్సరం కొర్రాజుల గుట్ట స్కూల్ - భద్రాచలం లో 10 వ తరగతి చదువుకున్నటువంటి చిన్ననాటి స్నేహితులు అమ్మాయిలు, అబ్బాయిలు అందరూ కలిసి ఆదివారం ప్రవీణ్ ఇంటికి వచ్చి పరామర్శించి వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 55 వేల రూపాయలు మరియు మూడు నెలలకు సరిపడా సుమారు 15 వేల రూపాయలు నిత్యవసర సరుకులు అందించడం జరిగినది. అదేవిధంగా 1997-1998 వ సంవత్సరం సారపాక గవర్నమెంట్ స్కూల్లో 7 వ తరగతి చదువుకున్నటువంటి స్నేహితులు కూడా ప్రవీణ్ కి 10000 రూపాయలు సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ ద్విచక్ర వాహన ప్రమాదంలో ప్రవీణ్ తన కుమారుడిని కోల్పోవడం, తను కూడా ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లడం చాలా దురదృష్టకరమన్నారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో మేమున్నామంటూ స్నేహితులందరూ ప్రవీణ్ కు అండగా నిలిచారు. స్నేహితులంటే కష్టసుఖాలు ఎల్లప్పుడూ తోడుగా ఉండేవాడే నిజమైన స్నేహితులు ప్రవీణ్ కుటుంబానికి మా సపోర్ట్ ఎప్పుడూ ఉంటుంది, ప్రవీణ్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్నేహితులు : సత్రాల రమేష్, గున్నేపల్లి రాజు, తిరుక్కోవళ్ళూరి శేషగిరి, వేముల దుర్గారావు, ఆచంటి



పురుషోత్తం, గుమ్మడి మురళి, రౌతు కోటేశ్వరరావు, పతకమూడి లక్ష్మణ్, సిద్ధి రాజు ఇంకా కొంత మంది స్నేహితులు పాల్గొనడం జరిగింది.


# ఆపదలో ఉన్న స్నేహితుడుకు అండగా నిలిచిన చిన్ననాటి స్నేహితులు

### 55 వేల రూపాయలు ఆర్థిక సహాయం

### మూడు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేత

### మేమున్నామంటూ కుటుంబానికి భరోసా

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 29, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం, సారపాకలో జూన్ 9 న ద్విచక్ర వాహన ప్రమాదంలో చెలికాని ప్రవీణ్ కొడుకుని కోల్పోయాడు. క్రిటికల్ కండిషన్ నుండి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న ప్రవీణ్ కు 1999-2000 వ సంవత్సరం కొర్రాజుల గుట్ట స్కూల్ - భద్రాచలం లో 10 వ తరగతి చదువుకున్నటువంటి చిన్ననాటి స్నేహితులు అమ్మాయిలు, అబ్బాయిలు అందరూ కలిసి ఆదివారం ప్రవీణ్ ఇంటికి వచ్చి పరామర్శించి వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 55 వేల రూపాయలు మరియు మూడు నెలలకు సరిపడా సుమారు 15 వేల రూపాయలు నిత్యవసర సరుకులు అందించడం జరిగినది. అదేవిధంగా 1997-1998 వ సంవత్సరం సారపాక గవర్నమెంట్ స్కూల్లో 7 వ తరగతి చదువుకున్నటువంటి స్నేహితులు కూడా ప్రవీణ్ కి 10000 రూపాయలు సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ ద్విచక్ర వాహన ప్రమాదంలో ప్రవీణ్ తన కుమారుడిని కోల్పోవడం, తను కూడా ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లడం చాలా దురదృష్టకరమన్నారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో మేమున్నామంటూ స్నేహితులందరూ ప్రవీణ్ కు అండగా నిలిచారు. స్నేహితులంటే కష్టసుఖాలు ఎల్లప్పుడూ తోడుగా ఉండేవాడే నిజమైన స్నేహితులు ప్రవీణ్ కుటుంబానికి మా సపోర్ట్ ఎప్పుడూ ఉంటుంది, ప్రవీణ్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో




స్నేహితులు సత్రాల రమేష్, గున్నేపల్లి రాజు, తిరుక్కోవళ్ళూరి శేషగిరి, వేముల దుర్గారావు, ఆచంటి పురుషోత్తం, గుమ్మడి మురళి, రౌతు కోటేశ్వరరావు, పతకమూడి లక్ష్మణ్, సిద్ధి రాజు ఇంకా కొంత మంది స్నేహితులు పాల్గొనడం జరిగింది.

# ఖమేనీ అంత్యక్రియలకు మోదీ దూరం.. ఎందుకంటే!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 29 :**
ఇరాన్ సుప్రీం లీడర్ అయతోల్లా సయ్యద్ అలీ ఖమేనీ అధికారిక అంత్యక్రియలకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరుకావడం లేదు. బిజీ షెడ్యూల్ కారణంగా ఆయన ఈ పర్యటనను రద్దు చేసుకున్నట్లు తెలుస్తోంది. పీఎం మోదీ ఇండోనేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల పర్యటనల్లో బిజీగా ఉండటమే దీనికి కారణమని నివేదికలు చెబుతున్నాయి. అయితే, భారత ప్రభుత్వం తరఫున ఒక ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ఈ అంత్యక్రియల్లో పాల్గొననుంది. ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ నుంచి అందిన అధికారిక ఆహ్వానం మేరకు.. భారత్ తరఫున బీహార్ గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ (రిటైర్డ్) సయ్యద్ అతా హస్నైన్, కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి పబిత్రా మార్గరీటా ఇరాన్ వెళ్లనున్నారు. జూలై 4 నుంచి టెహ్రాన్‌లో ప్రారంభం కానున్న ఈ అంత్యక్రియల కార్యక్రమాల్లో వీరిద్దరూ అధికారికంగా పాల్గొంటారు. మిడిల్ ఈస్ట్ వ్యవహారాలు, కౌంటర్ టెర్రరిజంలో అపార అనుభవం ఉన్న మాజీ ఆర్మీ అధికారి హస్నైన్‌ను, అలాగే విదేశాంగ శాఖ మంత్రిని పంపడం ద్వారా ఇరాన్‌తో భారత్‌కు ఉన్న వ్యూహాత్మక, దౌత్యపరమైన సంబంధాల ప్రాధాన్యతను చాటిచెప్పినట్లయింది.

**ఇజ్రాయెల్, అమెరికా దాడిలో ఖమేనీ మృతి**

గత ఫిబ్రవరిలో ఇజ్రాయెల్, అమెరికా సంయుక్తంగా జరిపిన దాడిలో ఇరాన్ అత్యున్నత నాయకుడు అయతోల్లా అలీ ఖమేనీ (86) మరణించారు. 1989 నుంచి ఇరాన్‌ను నడిపిస్తున్న ఆయన మృతి ఆ దేశానికి పెద్ద దిగ్భ్రాంతిని




కలిగించింది. తాజాగా జూలై 4న టెహ్రాన్‌లో అంత్యక్రియల వేడుకలు ప్రారంభం కానుండగా.. జూలై 9న ఆయన స్వస్థలమైన మష్హాద్‌లో ఖనన సంస్కారాలు జరగనున్నాయి. అప్పట్లో కొనసాగుతున్న ఉద్రిక్తతల (యుద్ధం) కారణంగా ఈ అంత్యక్రియలు వాయిదా పడుతూ వచ్చాయి. ఈ వీడ్కోలు వేడుకకు ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల సంఖ్యలో ప్రజలు తరలివస్తారని ఇరాన్ అధికారులు అంచనా వేస్తున్నారు.

**ఇరాన్‌తో భారత్ బలమైన బంధం**

ఖమేనీ మరణం తర్వాత భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి ఢిల్లీలోని ఇరాన్ ఎంబసీకి వెళ్లి సంతాప పుస్తకంలో సంతకం చేశారు. ఇటీవల జరిగిన 40 రోజుల సుదీర్ఘ ఘర్షణల సమయంలోనూ పీఎం మోదీ, విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ నిరంతరం ఇరాన్ నాయకత్వంతో టచ్‌లో ఉన్నారు. ఇరాన్‌ను తన "పొడిగించబడిన పొరుగుదేశం" గా భావించే భారత్.. గతంలో 2024లో ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ మరణించినప్పుడు కూడా అప్పటి ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖర్‌ను పంపి తమ సత్సంబంధాలను చాటుకుంది. ఈ అంత్యక్రియలకు భారత్‌తో పాటు రష్యా, చైనా, పాకిస్థాన్, ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్ దేశాల ప్రతినిధులు కూడా హాజరవుతున్నారు.

# విద్యార్థులు 100% పాఠశాలకు హాజరయ్యేలా చూడాలి

### జిల్లా విద్యాధికారి డి. వాసంతి



**బూర్గంపహాడ్, జూన్ 29, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
జిల్లా విద్యాశాఖ అధికారి డి. వాసంతి బూర్గంపహాడ్ మండలం లోని కేజిబివి బూర్గంపహాడ్ ను ఆకస్మికంగా సందర్శించినారు. విద్యార్థులు ఉపాధ్యాయుల యొక్క హాజరును ఫేస్ రికగ్నిషన్ యాప్ ఎఫ్ ఆర్ ఎస్ లో పరిశీలించి, నలుగురు ఉపాధ్యాయులు గైర్హాజరవ్వడం గమనించి మూడు రోజుల్లోగా వివరణ ఇవ్వవలసిందిగా సిబ్బందిని ఆదేశించారు. కొత్త అడ్మిషన్లు పరిశీలించి ఎన్రోల్మెంట్ ను ఇంకా పెంచాలని సూచించారు. వంట సామాగ్రి, సరుకులు, వంటగది టాయిలెట్స్ ను పరిశీలించి, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. తరగతి గదిలో విద్యార్థులతో ముచ్చటించి వారి సామర్థ్యలను పరిశీలించి, ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా మొదలగు వాటిని ఉపయోగించుకుంటూ విద్యా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తెలిపారు. ఎటి పరిస్థిలో ఎవరూ కూడా పాఠశాలకు గైర్హాజరు అవ్వద్దని విద్యార్థులకు సూచించారు. ఒక వారం రోజుల్లో మరల పాఠశాలకు తిరిగి వస్తానని, ఈసారి వచ్చేలోగా అందరు విద్యార్థులు పాఠశాలకు సక్రమంగా హాజరయ్యేలా చూడాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్. సతీష్ కుమార్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పాఠశాలల అక్రమాలపై చర్యలు చేపట్టాలి : సూర్య ప్రకాష్

**హైదరాబాద్ పల్స్, జూన్ 29, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:**
మహబూబాబాద్ జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాల విక్రయం జరుగుతోందని ఆరోపిస్తూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. రెండు ప్రైవేట్ పాఠశాలల్లో అక్రమంగా పుస్తకాల విక్రయం జరుగుతోందని ఆరోపిస్తూ



ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకుడు గుగులోతు సూర్యప్రకాశ్ మాట్లాడుతూ, నిబంధనలు ఉల్లంఘించిన పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, బాధ్యులైన యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రుల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రైవేట్ పాఠశాలలపై కఠిన పర్యవేక్షణ ఉండాలని కోరారు. అక్రమాలకు సహకరించిన అధికారుల పాత్రపైనా సమగ్ర విచారణ జరిపి, తప్పు చేసిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. విద్యాశాఖలో పారదర్శకత పెంపొందించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ వ్యవహారంపై ప్రభుత్వం స్పందించకపోతే జిల్లాలో విద్యార్థులతో కలిసి విస్తృత స్థాయి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# రాజపేటకు రెండు బస్సులు నడపాలని బిజెపి వినతి....




**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 29, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట డిపో మేనేజర్ ని కలిసి రాజపేట నుండి యాదగిరిగుట్టకు రెండు షట్టల్ బస్సులను నడపాలని, రాజపేట నుండి జగదిరిగుట్ట వరకు బస్సు పునరుద్ధరించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేకల రమేష్, సర్పంచ్ కోయ మధు, మాజి అధ్యక్షులు కాయితీ బాలిరెడ్డి, సీనియర్ నాయకులు దాచేపల్లి శ్రీనివాస్, గాండ్ల నర్సింగ రావు, కుమ్మరి లక్ష్మణ్, మెండు భగవాన్ రెడ్డి, బిర్రు సురేశ్, సాధనబోయిన శంకర్, బూర్గు శేఖర్ రెడ్డి, బూర్గు రాణి, దిడ్డి సత్తయ్య, భూక్యా శ్రీను నాయక్, గవ్వల సిద్దేశ్వర్, ఎండీ కాజ, బిళ్ల జెల్లెందర్, దేశ పాండే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ శివ దుర్గా ఎల్లమ్మ ఆలయ ప్రతిష్టలో లాలీ నిధి నృత్య అకాడమీ నృత్య ప్రదర్శన

**నృత్య ప్రదర్శనలతో పలువురుని ఆకట్టుకున్న చిన్నారులు**



హస్మాత్ పేట్, జూన్ 29,హైదరాబాద్ పల్స్ ప్రతినిధి : మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ సికింద్రాబాద్ సర్కిల్ 3 ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ 264 లో గల హస్మాత్ పేట్ చౌరస్తా వద్ద ఉన్నటువంటి మణికంఠ కన్స్ట్రక్షన్స్ ప్రక్కన స్థలంలో శ్రీ శివ దుర్గా ఎల్లమ్మ తల్లి దేవాలయంలో గణపతి, నవగ్రహ, శివ దుర్గా ఎల్లమ్మ తల్లి, ఆంజనేయ స్వామి విగ్రహాల ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమంలో హస్మాత్ పేట్ ప్రాంతానికి చెందిన లాలీ నిధి నృత్య అకాడమీ ఆధ్వర్యంలో నృత్య కళాకారులు వివిధ భక్తి గీతాలకు నృత్య ప్రదర్శన భక్తులను, అపార్ట్మెంట్ వాసుల అందరిని ఆకట్టుకుంది. సుమారు 25 మంది నృత్య కళాకారులు పాల్గొన్నారు. అనంతరం ఆలయ ధర్మకర్త దండుగుల యాదగిరి మెమంటో, శాలువాలతో సత్కారించి ప్రోత్సహించారు. ఈ నృత్య కార్యక్రమంలో లాలీ నిధి నృత్య కళాకారులు, అపార్ట్మెంట్ వాసులు, హస్మాత్ పేట్ ప్రాంత భక్తులు పాల్గొన్నారు.

# బొమ్మలరామారం మండలంలో "ఛాత్రోన్ కీ గూంజ్"....

**సర్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, బీర్ల ఐలయ్య**




హైదరాబాద్ పల్స్ న్యూస్,29, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలో నిర్వహించిన "ఛాత్రోన్ కీ గూంజ్" కార్యక్రమం మరియు బిఎల్ఏలతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) అవగాహన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, యువత దేశ భవిష్యత్తుకు బలమైన పునాది అని పేర్కొన్నారు. విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా సమాజం, ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలు, సామాజిక బాధ్యతల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. యువత తమ ప్రతిభను, శక్తిసామర్థ్యాలను సమాజ అభివృద్ధికి వినియోగిస్తూ ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.అనంతరం బిఎల్ఏలతో నిర్వహించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) సమావేశంలో మాట్లాడుతూ, ఓటరు జాబితా ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని తెలిపారు.ప్రతి అర్హులైన ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా, అనర్హుల పేర్లు తొలగించేలా ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు బాధ్యతాయుతంగా పనిచేయాలని బిఎల్ఏలకు సూచించారు. ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో ప్రతి కార్యకర్త, ప్రతి బిఎల్ఏ కీలక పాత్ర పోషించాలని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా సేవలందించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధులు, బిఎల్ఏ లు, విద్యార్థులు, యువజన నాయకులు, కార్యకర్తలు మరియు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ పార్ట్ టైమ్ పొలిటీషియన్ అంటూ.. నితిన్ నబీన్ సంచలన వ్యాఖ్యలు..!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 29, తెలంగాణ బ్యూరో:**
గిరిజన నేతలతో సమావేశంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ మాట్లాడారు. సమ్మక, సారలమ్మల స్ఫూర్తి ఇక్కడి మహిళలలో ఉందని అన్నారు. తెలంగాణలో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ఇప్పటికీ ల్యాండ్ సర్వే జరగలేదని నితిన్ నబీన్ అన్నారు. మావోయిస్టుల వల్ల గిరిజనుల అభివృద్ధి ఆగిపోయిందని, బీజేపీ ప్రభుత్వం గిరిజనుల సంక్షేమానికి కట్టుబడి ఉందని అన్నారు. గత యూపీఏ ప్రభుత్వం 4వేల కోట్లు మాత్రమే గిరిజనులకి ఖర్చుచేసిందని అన్నారు. బిజెపి ప్రభుత్వం 15 వేల కోట్లు గిరిజనులకు ఖర్చు చేస్తోందని నితిన్ నబీన్ అన్నారు.బీజేపీ బూత్ అధ్యక్షులతో మాట్లాడుతూ.. బీజేపీ బూత్ అధ్యక్షుల సమావేశంలో జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం సర్దార్ వల్లభాయి పటేల్ కృషి, 2028లో బీజేపీకి అధికారం ఖాయం అని అన్నారు. తెలంగాణ ఏర్పాటుపై లాభాపేక్ష లేకుండా బిజెపి సహకరించిందని అన్నారు. మేం ప్రతిపక్షంలో ఉంటే ప్రజల కోసం పోరాడుతామని, మేము అధికారంలో ఉంటే ప్రజల కోసం పనిచేస్తాయని నితిన్ నబీన్ పేర్కొన్నారు. ప్రతి ఇంటికి బీజేపీనీ తీసుకెళ్లడమే క్యాడర్ కర్తవ్యం అని అన్నారు. రాహుల్ గాంధీ పార్ట్ టైమ్ పొలిటీషియన్, బీజేపీ కార్యకర్త ఫుల్ టైమ్ పొలిటిషన్ అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ అరాచకాలు చూసాం. వారు కేవలం కుటుంబం కోసమే పనిచేశారని.. ప్రజల కోసం పనిచేయలేదని అన్నారు. అందుకే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ కు పట్టం కట్టారని అన్నారు.

**అమలు చేయని హామీలు..**
ప్రజలకు హామీలు ఇవ్వడం, మర్చిపోవడం కాంగ్రెస్ నినాదం అని, కేంద్రప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతిఇంటికి చేర్చాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం డిల్లీకి ఏటీఎం గా మారిందని అన్నారు. మనం ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు చెప్పాలి. అమలుచేయని హామీలపై బీజేపీ కార్యకర్తలు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడితే డబుల్ ఇంజన్ సర్కారు వస్తుందని అన్నారు. మాజీ ప్రధాని పీవీకి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం గౌరవం ఇవ్వలేదని అన్నారు. ఆయనను ఎంతగానో కాంగ్రెస్ పార్టీ అవమానించిందని, బీజేపీ భారతరత్న ఇచ్చి గౌరవించిందని గుర్తు చేశారు. కరోనా టైంలో 80 కోట్లమందిని రక్షించిన ఘనత మన ప్రధాని మోడీదని నితిన్ నబీన్ పేర్కొన్నారు. గిరిజన నేతలతో సమావేశంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ మాట్లడారు. సమ్మక,సారలమ్మల స్ఫూర్తి ఇక్కడి మహిళలలో ఉందని అన్నారు. తెలంగాణలో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ఇప్పటికీ ల్యాండ్ సర్వే జరగలేదని నితిన్ నబీన్ అన్నారు. మావోయిస్టుల వల్ల గిరిజనుల అభివృద్ధి ఆగిపోయిందని, బీజేపీ ప్రభుత్వం గిరిజనుల




సంక్షేమానికి కట్టుబడి ఉందని అన్నారు. గత యూపీఏ ప్రభుత్వం 4వేల కోట్లు మాత్రమే గిరిజనులకి ఖర్చుచేసిందని అన్నారు. బిజెపి ప్రభుత్వం 15 వేల కోట్లు గిరిజనులకు ఖర్చు చేస్తోందని నితిన్ నబీన్ అన్నారు.

**నితిన్ నబీన్‌కి చేదు అనుభవం..**
బీజేపీ జాతీయాధ్యక్షుడు నితిన్ నబిన్ చేదు అనుభవం ఎదురైంది. సభ ముగించుకొని వెల్లు క్రమంలో నితిన్ నబీన్ కాన్వాయ్‌ని ఎన్.ఎస్.యు.ఐ నాయకులు అడ్డుకున్నారు. సుబేదారి వద్ద కాన్వాయ్‌ను అడ్డుకొని గోబ్యాక్ నితిన్ నబిన్ అంటూ ఎన్.ఎస్.యు.ఐ నాయకులు నినాదాలు చేశారు. అనంతరం నిరసనకారులను పోలీసులు అడ్డుకున్నారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ఎన్.ఎస్.యు.ఐ నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి సుబేదారి పోలీసుస్టేషన్‌కు తరలించారు.

## తెలంగాణలో ప్రాణం తీసిన ఎస్.ఐ.ఆర్ భయం..

# జైలుకు పంపిస్తారేమోనని వ్యక్తి ఆత్మహత్య!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 29, తెలంగాణ బ్యూరో:** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. కేంద్ర ఎన్నికల సంఘం ప్రారంభించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ జాబితాలో తన పేరు లేదని, దాంతో తనను జైలుకు పంపుతారనే భయంతో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. బోరబండ ఏరియాలోని భరత్?నగర్?లో జరిగిన ఈ ఘటనకు సంబంధించి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. షేక్ ముజీబుర్ రహ్మాన్ (51) కార్ డ్రైవర్ గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అతడికి భార్యతో పాటు ముగ్గురు పిల్లలు ఉన్నారు. అయితే తన పేరు పాస్ పోర్టుతో పాటు పలు డాక్యుమెంట్లలో తప్పుగా పడటంతో వాటిని సరి చేసుకోవడానికే ఇప్పటికే లక్షల్లో ఖర్చు చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ క్రమంలో ఎస్ఐఆర్ జాబితాలో తన పేరు లేదని తన వద్ద ఉన్న పత్రాలు ఎస్.ఐ.ఆర్ లో సరిపోలవని మనస్తాపం చెందిన ముజీబుర్ భయపడిపోయాడు.

**జైలుకు పంపుతారేనని:**
ఎస్ఐఆర్‌లో పేరు లేకపోతే తనను జైలుకు పంపుతారని అప్పుడు తన ముగ్గురు పిల్లలను ఎవరు చూసుకుంటారని తన భార్య వద్ద పలు నిత్యం బాధపడేవాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయంలో భార్య ఎంత ధైర్యం చెప్పినా అతడిలోని భయం తొలిగిపోలేదని ఈ క్రమంలో చివరకు ఇంటి బయట ఉన్న షెడ్డు ఇరుమ రాడ్డుకు ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడినట్లు తెలిపారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు అతడి మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్ట్ మార్టంకు




తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు మొదలుపెట్టారు. కుటుంబ సభ్యులు చెబుతున్నట్లు నిజంగానే ఎస్.ఐ.ఆర్ లో ముజీబుర్ పేరు లేదా? ఆ కారణం వల్లే అతడు బలవన్మరణానికి పాల్పడ్డాడా? అతడి మరణానికి దారి తీసిన పరిస్థితులేంటి అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

## హైదరాబాద్ డిఫెన్స్ అకాడమీ జూనియర్ కాలేజీలో

# ఫ్రెషర్స్ పార్టీలో పాల్గొన్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 29, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం రంగాపూర్ గ్రామ సమీపంలోని హైదరాబాద్ డిఫెన్స్ అకాడమీ జూనియర్ కాలేజీలో నిర్వహించిన ఫ్రెషర్స్ పార్టీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిఫెన్స్ అకాడమీ యజమాని రాజు కుమార్, వారి విద్యార్థులు, కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు బీర్ల ఐలయ్యకి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, ఫ్రెషర్స్ పార్టీ అనేది కొత్తగా కళాశాలలో అడుగుపెట్టిన విద్యార్థులకు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే వేదిక అని అన్నారు. విద్యార్థి జీవితంలో క్రమశిక్షణ, కఠోర శ్రమ, సమయపాలన ఎంతో కీలకమని పేర్కొన్నారు.డిఫెన్స్ రంగంలో కెరీర్‌ను ఎంచుకోవడం గొప్ప నిర్ణయమని, దేశ సేవే పరమోన్నత లక్ష్యంగాభావించి ప్రతి విద్యార్థి ముందుకు సాగాలని సూచించారు. దేశ సరిహద్దులను కాపాడే



సైనికుల త్యాగాలు, సేవా భావం ప్రతి యువతకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు.విద్యార్థులు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ధైర్యాన్ని కూడా పెంపొందించుకోవాలని, ప్రతి సవాలును ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొనేలా తమను తాము తీర్చిదిద్దుకోవాలని సూచించారు. కష్టపడే వారికి విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని, లక్ష్య సాధన కోసం నిరంతరం శ్రమించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం యువతకు నాణ్యమైన విద్య, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని




ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.అనంతరం కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆయన వీక్షించి అభినందించారు. వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసలు తెలియజేసి, వారి ఉజ్వల భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, కళాశాల చైర్మన్, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, డిఫెన్స్ ట్రైనర్లు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ పల్స్

# బొమ్మలరామారం మండలంలో
# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 29, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. మండల ప్రజల రవాణా సౌకర్యాలను మెరుగుపరిచే లక్ష్యంతో చేపడుతున్న రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి, నూతనంగా నిర్మించిన రహదారిని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని గట్టు మైసమ్మ ఆలయం వరకు చేపట్టనున్న బీటీ రోడ్డు రెన్యూవల్ పనులకు బీర్ల ఐలయ్య శంకుస్థాపన చేశారు. అనంతరం మాల్యాల గ్రామం నుండి బొమ్మలరామారం మండల కేంద్రం వరకు చేపట్టనున్న బీటీ రోడ్డు రెన్యూవల్ పనులకు కూడా శంకుస్థాపన చేశారు. అలాగే మాల్యాల గ్రామం నుండి ధర్మరెడ్డిగూడెం గ్రామం వరకు నూతనంగా నిర్మించిన బీటీ రహదారిని ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు విచ్చేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, పార్టీ



నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి మెరుగైన రహదారులు ఎంతో కీలకమని పేర్కొంటూ, నూతనంగా నిర్మిస్తున్న



మరియు రెన్యూవల్ చేస్తున్న ఈ రహదారులు పూర్తయితే ప్రజల ప్రయాణం సౌకర్యవంతంగా మారడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తుల రవాణా, విద్యార్థులు, ఉద్యోగులు, అత్యవసర సేవలకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# బసంతాపురం కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖ ఎన్నిక....

### బసంతాపురం కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షునిగా మెండు ఉపేందర్ రెడ్డి ఏకగ్రీవం...

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 29, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి**: రాజపేట మండలం బసంతపురం గ్రామంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నాయకత్వంలో మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో బసంతాపురం సర్పంచ్ మెండు రత్నమాల సత్తిరెడ్డి మరియు బసంతపురం గ్రామ కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు సమావేశమై ఇట్టి సమావేశంలో బసంతాపురం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా మెండు ఉపేందర్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షుడు గుండ్లపల్లి వినయ్ మరియు గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా వడ్లకొండ మహేష్ బాబు ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా మెండు పూలమ్మ భర్త మహేందర్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గ్రామ శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ మెండు మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గందమల్ల బాలకృష్ణ గౌడ్, సెక్రటరీ మెండు సాయి కుమార్ రెడ్డి, సహాయ కార్యదర్శి జంగిటి రవికుమార్, కోశాధికారి మెండు మహేందర్ రెడ్డి లను బసంతాపురం కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికకు సహకరించిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి మరియు మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్ కి మరియు రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్ కి మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు రంగా నరేష్ గౌడ్ కి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలరాజు గౌడ్ కి విట్టల్ నాయక్ కి బసంతాపురం గ్రామ శాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ



సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఎమ్మెల్యే మండల పార్టీ అధ్యక్షులు మా గ్రామ సర్పంచ్ మా గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు నా పైన నమ్మకంతో నాకు ఇచ్చిన ఈ అధ్యక్ష పదవిని పూర్తి బాధ్యతతో చేపట్టి ఇక ముందు వచ్చే అన్ని ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం మన రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అన్ని విధాల కృషి చేస్తామని తెలిపారు.

## ఆలేరు మహాత్మా జ్యోతిబా పూలే
# గురుకుల హాస్టల్‌లో దారుణ పరిస్థితులు....

**విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వం....**

**ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. ఉదయ్**






**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 29, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని మహాత్మా జ్యోతిబా పూలే (ఎం.జె.పి.టి.బీ.సి. డబ్ల్యూ.ఆర్.) గురుకుల హాస్టల్‌లో నెలకొన్న దారుణ పరిస్థితులను చూసి తీవ్ర ఆందోళన కరంగా ఉన్నాయని, పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు చదువుకునే ఈ హాస్టల్‌లో కనీస మౌలిక వసతులు కూడా లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. ఉదయ్ అన్నారు. ఆలేరు హాస్టల్ ని పరిశీలించి, అక్కడి పరిస్థితులు చూసిన అనంతరం ఉదయ్ మాట్లాడుతూ, హాస్టల్ సమస్యల నిలయంగా మారిందని, ముఖ్యంగా మరుగుదొడ్లు పూర్తిగా అపరిశుభ్రంగా మారాయనీ, మరుగుదొడ్లలోకి వెళ్లలేని పరిస్థితి నెలకొందనీ, ఎక్కడ చూసినా మురికి, దుర్వాసన, నిల్వ నీరు కనిపిస్తున్నాయనీ, వాటిని శుభ్రం చేసే సిబ్బంది లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ, పరిశుభ్రత లేకపోవడం వల్ల డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలు, చర్మవ్యాధులు, జీర్ణ సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందనీ, ప్రభుత్వం గురుకుల విద్యను దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ, వాస్తవ పరిస్థితులు మాత్రం పూర్తిగా భిన్నంగా ఉన్నాయి. ప్రచారానికి కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం విద్యార్థులకు కనీస మరుగుదొడ్ల నిర్వహణకు కూడా నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటు. ప్రతి హాస్టల్‌లో పారిశుద్ధ్య కార్మికులను నియమించి రోజువారీ శుభ్రత నిర్వహించాల్సిన అధికారులు తమ బాధ్యతలను పూర్తిగా విస్మరించారు. జిల్లా అధికారులు, గురుకుల విద్యాసంస్థల అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయకపోవడంతో ఇటువంటి దారుణ పరిస్థితులు నెలకొంటున్నాయనీ, ప్రభుత్వం వెంటనే హాస్టల్‌ను పరిశీలించి అన్ని మరుగుదొడ్లను పూర్తిగా శుభ్రం చేయాలనీ, శాశ్వత పారిశుద్ధ్య కార్మికులను నియమించి ప్రతిరోజూ పరిశుభ్రత నిర్వహించాలనీ, హాస్టల్ పరిసరాల్లో బ్లీచింగ్, ఫాగింగ్ చేపట్టి వ్యాధులు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలనీ, విద్యార్థులకు పరిశుభ్రమైన తాగునీరు, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలనీ, నిర్లక్ష్యం వహించిన సంబంధిత అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలనీ, జిల్లా కలెక్టర్, గురుకుల విద్యాసంస్థల అధికారులు హాస్టల్‌ను స్వయంగా సందర్శించి సమస్యలను పరిష్కరించాలనీ, వెంటనే సమస్యలు పరిష్కరించకపోతే విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి పి.డి.ఎస్.యూ. ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు, ధర్నాలు, ముట్టడి కార్యక్రమాలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని మరియు సంబంధిత అధికారులను ఈ సందర్భంగా ఉదయ్ హెచ్చరించారు.

**హైదరాబాద్ పల్స్**

# కొలనుపాక శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రతిమాస పౌర్ణమి హోమం....

### పద్మబ్రహ్మనుల ఆధ్వర్యంలో శ్రీ మహాగణపతి గాయత్రి పౌర్ణమి హోమం.....





**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 29, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : స్వస్తి** శ్రీ పరాభావ నామ సంవత్సర జేష్ట్య శుద్ద పౌర్ణమి సోమవారం పురస్కరించుకొని పద్మబ్రహ్మనులు శ్రీ చెడిదీపు కృష్ణ, శ్రీ పెంట సత్యనారాయణ, శ్రీ రేగొండ పాండురంగం, శ్రీ సాంబారపు కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించు ప్రతి మాస పౌర్ణమి హోమం యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో పద్మ బ్రాహ్మనులు ఆలయ అర్చకులు శ్రీ సాంబారపు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో శ్రీ మహాగణపతి సహిత గాయత్రి మార్కండేయ హవన కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ముందుగా కలశ ఆరాధన శ్రీ మహాగణపతి పూజ నిర్వహించుకొని తదనంతరం శ్రీ ఆంజనేయ స్వామి వారికి షోడశ ఉపచార అష్టోత్తర శత నాలతో పూజ నిర్వహించటం జరిగింది. తదనంతరం శ్రీ మహాగణపతి గాయత్రి మార్కండేయ, శ్రీ ఆంజనేయ గాయత్రి హోమం నిర్వహించటం జరిగింది అందులో బాగంగా మృత్యుంజయ, లక్ష్మి నృసింహ, రుద్ర, గాయత్రి మంత్రములతో హోమకార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు శ్రీ అవధూత బాబు, గౌడ ఉపెందర్ మరియు గ్రామస్తులు పాల్గొనటం జరిగింది.

# దత్తాయపల్లి పాల సంఘం చైర్మెన్ గా గుంటి ఆంజనేయులు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 29, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి ప్రాథమిక పాల ఉత్పత్తి దారుల సంఘం చైర్మెన్ గా ఏక గ్రీవంగా ఎన్నికైన గుంటి ఆంజనేయులు యాదవ్ కు ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించిన గుగులోత్ దూప్ సింగ్ నాయక్ ధృవీకరణ పత్రాన్ని సోమవారం నాడు అందజేశారు. కో ఆప్షన్ డైరెక్టర్ గా కొడారి వెంకటేష్. నూతన డైరెక్టర్లుగా జిట్టా మల్లేష్ ఆరె సత్తయ్య ఎన్నికైనారు కార్యక్రమంలో డైరెక్టర్లు ఎద్దు నర్సింహులు, కోడారి రామ స్వామి, మామిండ్ల వెంకట్ రెడ్డి, జిట్టా రాజు తదితరులున్నారు

# పద్మశ్రీ మంద కృష్ణ మాదిగని కలసిన యాదాద్రి జిల్లా దండోరా ప్రధాన నాయకత్వం....

**జూలై 7న ఎమ్మార్పియస్ 32వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలి....**

**యాదాద్రి భువనగిరి జిల్లాలో ఘనంగా నిర్వహించాలని నాయకత్వానికి పిలుపునిచ్చిన మంద కృష్ణ మాదిగ**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 29, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ఎమ్మార్పియస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ని హైదరాబాద్ లో వారి నివాసంలో యాదాద్రి భువనగిరి జిల్లా దండోరా ప్రధాన నాయకత్వం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. జిల్లాలో అమలు జరుగుతున్న ఉద్యమ కార్యాచరణ, పలు అంశాలపై వివరించడం జరిగింది. ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ, జూలై 7న ఎమ్మార్పియస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఇంజ వెంకటస్వామి మాదిగ, ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎమ్మార్పియస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ, ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, ఎమ్మార్పియస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ తదితరులు ఉన్నారు.

Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.